1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

శనివారం | మే 25 , 2024 | www.navatelangana.com

మేడి హరికృష్ణకు ఉత్తమ సేవ అవార్డు



నవతెలంగాణ -చిట్యాల టౌన్

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ అధ్యక్షులు మేడి హరికృష్ణ ఉత్తమ సేవ అవార్డును అందుకున్నారు. ఆయన చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి శుక్రవారం జూబ్లీహిల్స్ లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్ లో మాతృ దేవోభవ, పితృ దేవోభవ ఫౌండేషన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా మహనీయుల పురస్కారాలు అవార్డు - 2024 ను అసిస్టెంట్ కమిషనర్ రెవెన్యూ డిపార్ట్మెంట్ సందీప్ బాగా ఐఆర్ఎస్ వరల్డ్ రికార్డ్ బ్లడ్ డోనర్ డా.సంపత్ కుమార్ ,టాలీవుడ్ నటుడు సంపూర్ణేష్ బాబు , కురుమేటి నవీన్ చేతుల మీదుగా ఈ అవార్డ్ అందుకున్నారు. హరికృష్ణ మాట్లాడుతూ ఈ అవార్డు రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్క మిత్రులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కలెక్టరేట్‌లో మాజీ ఎమ్మెల్యే ప్రచారం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి శుక్రవారం జిల్లా కలెక్టర్ తోని వివిధ కార్యాలయాల్లో జిల్లా అధికారులు, ఉద్యోగస్తులను కలిసి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మూడవ నెంబర్ బాక్స్ లో ఒకటి నెంబర్ వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వెంట, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, కంచనపల్లి రవీందర్రావు, వట్టిపల్లి శ్రీనివాస్, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, సయ్యద్ జాఫర్, మెరుగు గోపి, దొడ్డి రమేష్, రేగట్ట మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో మా మద్దతు తీన్మార్ మల్లన్నకే

- గత పాలకులవల్లే నిరుద్యోగ సమస్య
- కేంద్రంలో ఇండియా కూటమిదే అధికారం
- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

నల్గొండ, ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డిఅన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ, ఖమ్మం,వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి జరగనున్న శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతివ్వాలని రాష్ట్ర పార్టీ నిర్ణయించిందన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో లౌకిక విలువలు, ప్రజాస్వామ్యం కోసం,ఇండియా బ్లాక్ భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా ఇండియాకుటంలో భాగంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన తీన్మార్ మల్లన్నకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఇప్పుడు కూడా బీజేపీని ఓడించటం కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మద్దతు ప్రకటిస్తున్నదని, పట్టభద్రులైన ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలని, మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) పిలుపునిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా ఐదు విడుదలగా జరిగిన పార్లమెంటు ఎన్నికలలో ఇండియా కూటమికే గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పోలింగ్ సరళి బట్టి తెలుస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసే విధంగా దేశంలో మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. మతాల మధ్య చిచ్చుపెట్టి ప్రజల మధ్య వైశ్యామ్యాలును సృష్టిస్తుందని విమర్శించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పదేళ్ల పాలనలో నిరుద్యోగాన్ని పెంచి పోషించిందని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా మోసం చేసిందని పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థికి, టిఆర్ఎస్ అభ్యర్థికి నిరుద్యోగ యువతీ యువకులు పట్టభద్రుడు ఓటు వేయకుండా తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని పట్టభద్రులందరూ ఇండియా కూటమి అభ్యర్థి అయిన తీన్మార్ మల్లన్న గెలిపించేందుకు పార్టీ నాయకులు జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీప్రభుత్వం రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిందని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, డబ్బికార్ మల్లేష్, నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, చిన్నపాక లక్ష్మీనారాయణ, పాలడుగు ప్రభావతి, జిల్లా కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, దండంపల్లి సత్తయ్య, ఖమ్మంపాటి శంకర్, ఆకారపు నరేష్, మంగారెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా పోలింగ్ నిర్వహించాలి

- ఎన్నికల రిట్నరింగ్ అధికారి దాపరి హరిచందన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా వరంగల్,ఖమ్మం, నల్గొండ శాసనమండలి పట్టబద్రుల ఉప ఎన్నికల పోలింగ్ ను నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్, ఖమ్మం, నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన సూచించారు. శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షనా కార్యక్రమానికి ఆమె హాజరై పలు సూచనలు చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలను ఆశమాషిగా తీసుకోవద్దని, అన్ని విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పట్టబద్రుల ఉప ఎన్నిక సందర్భంగా 800 పైబడి ఉన్న ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలకు 2 బ్యాలెట్ బాక్సులు ఇవ్వడం జరుగుతుందని, ఇటీవలే పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించినందున ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్లకు ఎడమ చేయి మధ్య వేలుకు ఇండెలిబుల్ ఇంక్ మార్క్ చేయాలన్నారు. ఓటర్లు ఎన్నికల సంఘం ద్వారా సరఫరా చేసిన వాయిలెట్ స్కెచ్ పెన్ ద్వారా మాత్రమే ఓటు వేయాలని, ఓటును ప్రాధాన్యత క్రమంలో వేయాల్సి ఉంటుందని తెలిపారు.పోలింగ్ కేంద్రంలోకి సెల్ఫోన్లు, వాటర్ బాటిళ్లు, ఇంకు బాటిల్, ఇంకు పెన్నుల లాంటివి అనుమతించవద్దని ఆమె చెప్పారు. ఎవరైనా ఓటు వేసిన తర్వాత సెల్ఫోన్తో ఫోటో తీసినట్లైతే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ప్రిసైడింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలపై తెలియజేశారు. మొదటి ప్రెసిడింగ్ అధికారి, రెండవ ప్రెసైడింగ్ అధికారి చేయాల్సిన విధులను ఆయన వివరంగా తెలియజేశారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ ఎలా మడవాలో శిక్షణకు హాజరైన పోలింగ్ సిబ్బందితో మాదిరి ప్రదర్శన నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఆర్డీవోలు, మాస్టర్ ట్రైనర్ బాలు పాల్గొన్నారు.

నేటి నుండి 27 సాయంత్రం 4 వరకు బల్క్ ఎస్ఎంఎస్‌ల నిషేధం

నేటి సాయంత్రం 4 గంటల నుండి 27 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు రాజకీయ పరమైన బల్క్ ఎస్ఎంఎస్‌లపై నిషేధం ఉంటుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్ ఖమ్మం నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరి చందన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుండి పోటీలో ఉన్న అభ్యర్థులు గాని,రాజకీయ పార్టీలు కానీ ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లు ఇవ్వకూడదని, ఒకవేళ ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి బల్క్ ఎస్ఎంఎస్ లు పంపించినట్లయితే చట్ట రీత్యా ఎన్నికల నిబంధనల మేరకు తగు చర్య తీసుకోబడుతుందని హెచ్చరించారు. మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు సైతం దృష్టిలో ఉంచుకొని 25 వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్‌లు ఇవ్వవద్దని సూచించారు.

మహిళల వేధింపుల నివారణకు

అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు



నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర మున్సిపల్ పరిపాలన కమిషనర్ అండ్ డైరెక్టర్ డి.దివ్య ఆదేశాలమేరకు మున్సిపల్ కార్యాలయంలో మహిళల వేధింపుల నివారణకు అంతర్గత ఫిర్యాదుల కమిటీని త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎండి. యూసుఫ్ తెలిపారు.శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏప్రిల్ 29న ఈ మేరకు జారి అయ్యాయని, ఎన్నికలు ఉండటం ఏర్పాటు చేయలేక పోయామన్నారు.కార్యాలయంలో పని చేసే సీనియర్ మహిళా ఉద్యోగి, లేక మహిళా ఉద్యోగి లేకుంటే వేరే శాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగి అధ్యక్షతన, న్యాయపరిజ్ఞానం ఉన్న, సామాజిక కార్యకలాపాల్లో అనుభవమున్న ఇద్దరు మహిళలను, మహిళల కోసం పని చేసే ప్రభుత్వేతర స్వచ్ఛందసంస్థల నుండి ఒక మహిళను కమిటీలో నియమించేందుకు అన్ని స్థానిక సంస్థల్లో చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారన్నారు.ఈ మేరకు మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.పని చేసే ప్రాంతంలోనే మహిళా ఉద్యోగులపై లైంగిక, ఇతర వేధింపులకు పాల్పడిన వారిపై ఫిర్యాదుల నమోదు చేసి యాక్ట్ 2013 ప్రకారం పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారని తెలిపారు.సమస్యల పరిష్కారానికి వార్డు ఆఫీసర్లు మిర్యాలగూడ మున్సిపాల్టీలోని 48 వార్డులలో సమస్యల పరిష్కారానికి 11 మందిని వార్డు ఆఫీసర్లుగా నియమించామని కమీషనర్ తెలిపారు.

8, 9,10, 11, 12 వార్డులకు యూడీఆర్ఐ ఎం.ఎ. రహీంను, 22, 23, 24, 25, 39 వార్డులకు ఎల్జిఇ ఎం.వెంకటేశ్వర్లు, 14, 33, 34, 35, 46 వార్డులకు సిహెచ్.సైదులు, 30, 42, 43, 44, 48 వార్డులకు పి.శ్రీనివాస్, 6, 7, 20, 21 వార్డులకు పి.సరిత, 15,16,17, 37 వార్డులకు కె.పావని? 18, 19, 36, 45 వార్డులకు ఏం. సురేష్, 26, 27, 28, 40 వార్డులకు ఎస్.సంధ్య, 13, 29, 31, 32 వార్డులకు వై.రాధ, 1, 2, 3, 4, 5 వార్డులకు జూనియర్ అసిస్టెంట్ ఎస్.సంగీత్, 38, 41, 47 వార్డులకు జె. ప్రణితలను వార్డు ఆఫీసర్లుగా నియమించామన్నారు.ఆయా వార్డుల్లో ఉన్న డ్రైనేజీ, అక్రమ నిర్మాణాలు, తాగునీటి నిల్వలు తదితర సమస్యలను ప్రతిరోజు తెలుసుకుని నివేదించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. ఆయన వెంట అకౌంటెంట్ డి.కల్యాణి ఉన్నారు.



బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని గెలిపించాలి

- నల్లమోతు సిద్దార్థ

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ యువ నాయకుడు నల్లమోతు సిద్దార్థ అన్నారు.శుక్రవారం పట్టణంలోని మార్నింగ్ వాకర్స్‌తో, కోర్టులోని బార్ అసోసియేషన్ సభ్యులతో రాష్ట్ర ఫుడ్ కార్పోరేషన్ మాజీ చైర్మెన్ మేడె రాజీవ్‌సాగర్, సీనియర్ నాయకులు అన్నభీమోజు నాగార్జునచారితో కలిసి సమావేశమై మాట్లాడారు.ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ వేలాది, సీనియర్ న్యాయవాదులు ఎల్లయ్య, రవినాయక్, కొంకవెంకన్న, నాయకులు కరీం, పశ్యాంశ్రీనివాస్‌రెడ్డి, మన్నెంశ్రీనివాస్‌రెడ్డి, పునాటిలక్ష్మీనారాయణ, చిట్టిపోలు వెంకటేశ్వర్లు,పల్లపు రామస్వామి, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, దయాకర్‌రెడ్డి, తిరందాసు విష్ణు, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

కోరం లేనందున ఎంపీపీ ఎన్నిక రేపటికి వాయిదా

నవతెలంగాణ-చండూరు



కోరం లేనందున శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నూతన ఎంపీపీ ఎన్నిక రేపటికి వాయిదా పడినట్లు చండూర్ ఆర్డీవో సుబ్రహ్మణ్యం తెలిపారు. బిఆర్ఎస్ ఎంపీటీసీలు గొరిగే సత్తయ్య, కావాలి మంగమ్మ,అవ్వారు గీత శ్రీనివాస్ , తిపర్తి లక్ష్మమ్మ చేరిపల్లి భాస్కర్, హాజరయ్యారు. కాంగ్రెస్ ఎంపీటీసీలు గైరాజరయ్యారు. దీంతో వాయిదా పడింది. నేడు కూడా ఆరుగురు ఎంపీటీసీలు హాజరైతే తప్ప నూతన ఎంపీపీ ఎన్నిక జరగనుంది. పుల్లెంల ఎంపిటిసి స్థానం ఖాళీగా ఉంది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనురాధ, సూపరింటెంట్ మురళి మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుకను ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

అమ్మనబోలు వైపు నుండి నార్కట్‌పల్లికి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు. పల్లెపహాడ్ ఎక్స్ రోడ్డు వద్ద ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుఎస్ ఐ నర్ర అంతిరెడ్డి పేర్కొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

- 48గంటలు సైలెంట్ పీరియడ్ : ఎస్పీ

నవతెలంగాణ-నల్లగొండటౌన్



వరంగల్,ఖమ్మం,నల్లగొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకునేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని, పోలింగ్ ముందు 48 గంటలు ఈ నెల 25 సాయంత్రం 4 గంటల 27నపోలింగ్ ముగిసే వరకు సైలెంట్ పీరియడ్ ఉంటుందని ఎస్పీ చందనా దీప్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 144 సెక్షన్ అమలు లో ఉంటుందని, ఎవ్వరూ ఐదుగురి కంటే ఎక్కువ గుంపులుగా ఉండ కూడదన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్నా నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే నగదు, మద్యం,ఇతర వస్తువుల రవాణా పై మరింత పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎవరైన ఓటర్లను ఆకర్షించేందుకు ఉచిత పంపిణీలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన పిర్యాదులు సి.విజిల్ ఆప్ ద్వారా పిర్యాదు చేయగలరన్నారు. లాడ్జ్ లు, గెస్ట్ హౌస్ లు, హోటళ్లలో బస చేస్తున్న ఇతర ప్రాంతాల వారు ,రాజకీయ పార్టీ ల వారు ఈనెల 25సాయంత్రం 4 గంటల లోపు ఖాళీ చేసి వెళ్లిపోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున నిబంధనలను ఉల్లంఘిస్తే ఎన్నికల ప్రవర్తన నియమావళి చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు.

ప్రభుత్వ పథకాల అమలు తీరు బాగుంది

- కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ సెక్రటేరియట్ అధికారులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్గొండ జిల్లాలో వివిధ ప్రభుత్వ పథకాల అమలు తీరు బాగుందని కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ సెక్రటేరియట్ శిక్షణ అసిస్టెంట్ సెక్షన్ అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. భాగంగా హైదరాబాదులోని డాక్టర్ మరి చెన్నారెడ్డి మానవన వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ నిమిత్తం వచ్చిన ఈ బృందం ఈనెల 20 నుండి 24 వరకు నల్గొండ జిల్లాలోని ఎంపిక చేసిన గ్రామాలలో పర్యటించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ పథకాలను అధ్యయనం చేశారు. కాగా శుక్రవారం ఈ బృందం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ పూర్ణచంద్రతో సమావేశమై వారు అధ్యయనం చేసిన ప్రభుత్వ పథకాలపై అభిప్రాయాలను వెలుబుచ్చారు. ఈ సందర్భంగా పలువురు శిక్షణ అధికారులు మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో అమలు చేస్తున్న మిషన్ భగీరథ, అంగన్వాడి కేంద్రాల నిర్వహణ, వైద్య సదుపాయాలు, గ్రామాలలో సెగ్రిగేషన్ షెడ్లు, స్మశాన వాటికలు, నర్సరీల నిర్వహణ, వరి ధాన్యం సేకరణ తదితర పథకాలు బాగున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి నాగిరెడ్డి, శిక్షణ నిర్వాహకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలు, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్

నవతెలంగాణ-నల్లగొండటౌన్



రాష్ట్రంలో విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి పూర్తిస్థాయిలో ఉపకార వేతనాలు, ఫీజురీయింబర్స్ మెంట్స్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఆఫీస్ భేరర్స్ సమావేశం శుక్రవారం దోడ్డీ కోమరయ్య భవనంలో నిర్వహించారు.. ఈ సందర్భంగా అనంతరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మం పాటి శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం 6 సంవత్సరాల నుండి రూ.7,200 కోట్లు విడుదల చేయలేదన్నారు. నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూర్తిస్థాయిలో ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్ విడుదల చేయలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కోర్సులు పూర్తిచేసి, ప్రవేశ పరీక్షలు, కౌన్సిలింగ్ నిర్వహించే సమయం వస్తోందని విద్యార్థులు ఒక కళాశాల నుండి మరోక కోర్సులోకి వెళ్ళాలంటే సర్టిఫికేట్ వారి స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ రాలేదని తమ దగ్గర పెట్టుకుని వేధింపులు చేస్తున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి పూర్తిస్థాయిలో ఉపకార వేతనాలు, ఫీజుఫీజురీయింబర్స్ విడుదల చేసి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ఫీజులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలు నుంచి పేద విద్యార్థులు ప్రధానంగా అణగారిన వర్గాలు విద్యార్థులు ప్రభుత్వం నుండి ఉపకార వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ ప్రభుత్వం అయినా ఫీజులు అన్ని బకాయిలు లేకుండా విడుదల చేయాలని పేర్కొన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలు, ఫీజు రీయింబర్స్మెంట్‌పై మాత్రమే ఆధారపడి నడుస్తున్న కళాశాలలో కోట్లు రూపాయలు బకాయిలు వల్ల విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నారని పేర్కొన్నారు. అధికారులు, ప్రభుత్వం కూడా ఈ అంశాలను పరిగణనలోకి తీసుకోవడం లేదని రాష్ట్రంలో బకాయిలు ఉన్న ఫీజులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్‌లో ఫీజుల కోసం ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్ నాయక్, సైదా, కోరే రమేష్,రవిందర్,వీరన్న ,సాయి , స్పందన తదితరులు పాల్గొన్నారు.



నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలి

నవతెలంగాణ-కేతపల్లి

ప్రస్తుత వానకాల సీజన్లో సాగు చేసేందుకు రైతులు నాణమైన విత్తనాలను ఎన్నుకొని అధిక దిగబడులు సాధించాలని ఏడిఏ రామారావు నాయక్ అన్నారు. వానాకాలం 2024 సాగుకి రైతులు సమయాత్తమవుతున్న తరుణంలో రైతులు విత్తనాలు కొనుగోలు సమయంలో తీసుకోవలసిన జాగ్రతల గురించి శుక్రవారం మండలంలోని చీకటిగూడెం,ఇనుపాముల,భీమారం గ్రామాల్లో రైతులకు సమావేశం నిర్వహించారు . ఈకార్యక్రమలో నకిరేకల్ ఏడిఏ శ్రీ రామారావు నాయక్ చీకటిగూడెం గ్రామంలో రైతులకు కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రామారావు నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన ఆదీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని చెప్పారు. కేతపల్లి సహకార సంఘం నందు జీలుగా జన్మ విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచామని ఏవో బి పురుషోత్తం చెప్పారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్ తమ వెంట తెచ్చుకొని రాయితీ విత్తనాలను పొందాలని చెప్పారు.కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పురుషోత్తం పురుషోత్తం ఏఈఓ లు బాలరాజు,వీరేష్,ఉమేష్ మరియు ఆయా గ్రామాల రైతుసోదరులు పాల్గొన్నారు.




'నిద్ర మత్తులో మున్సిపల్ కమిషనర్'

నవతెలంగాణ-మిర్యాలగూడ

గ్రేడ్-1 మిర్యాలగూడ మున్సిపాలిటీ, బాధ్యతాయుతమైన పదవిలో ఉండే మున్సిపల్ కమిషనర్ ప్రజాసమస్యలపై వచ్చే ఫిర్యాదుదారులపై చాలా నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తూ, ఈ ఆఫీసు నాసొంతం అన్నట్టుగా ప్రవర్తిస్తున్న తీరు ప్రజలను తీవ్ర అసంతృప్తికి గురి చేస్తుందని సమాచార హక్కు చట్టం రాష్ట్ర అధ్యక్షులు సరికొండ రిషికేశ్వరరాజు, చిలుముల కొండలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.మున్సిపల్ కమిషనర్ తన ముందున్న ఆఫీస్ టేబుల్‌పై తన రెండుకాళ్లు చాపి తన విధులను మరిచి నిద్రపోతున్న ఫొటో ఈరోజు వివిధ వార్తాపత్రికలలో రావడం ఎంతో దురదృష్టకరమని పేర్కొన్నారు.ఈ కమిషనర్‌పై ప్రజలలో ఇప్పటికే అసహనం అసంతృప్తి పెరిగిందని తెలిపారు.కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వస్తున్న ఫిర్యాదుదారులను పట్టించుకోకుండా వ్యవహరిస్తుండడాన్ని తప్పుబట్టారు.కలెక్టర్, సీడీఎంఏ కమిషనర్ ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించి వెంటనే ఆయన్ను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే కంటెస్టెంట్ దేవులపల్లి కార్తీక్‌రాజు, స.హ.చ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు మచ్చమధుకర్, డివిజన్ ఉపాధ్యక్షులు మందశేఖర్, గణేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

పలువుర్ని పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



పట్టణ కేంద్రానికి చెందిన అవుల శ్రీశైలం రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందగా శుక్రవారం ఆయన మృతుదేహాన్ని ఎమ్మెల్సీ వేముల వీరేశం సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాముకాటుకు గురై ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్న పోషబోయిన నరసింహను పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. పక్షవాతంతో బాధపడుతున్న నూనె శ్రీనివాస్ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, జడల చిన్న మల్లయ్య, ఎద్దుల పురి కృష్ణ, మారగోని ఆంజనేయులు, కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

కేతపల్లి : మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన చింత హెజ్కేల్ (నర్సింహ) 45 శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. అతని మృతదేహం పై నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాల వేసి నివాళులర్పించారు . అతని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కత్తుల వీరయ్య, మునగ నాని యాదవ్ పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తులు

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం(ఎంపీసీ, బైపిసి, సీఈసీ, హెచ్ఈసి), ఒకేషనల్ కోర్సులలో మిగిలిపోయిన సీట్ల భర్తీకి ఈనెల 24 నుండి 31 వరకు ఆన్లైన్లో రూ. 100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని నల్లగొండ రీజనల్ కోఆర్డినేటర్ హెచ్. అరుణకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.సంబంధిత వెబ్సైట్. www.tswreis.ac.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

నవతెలంగాణ
సూర్యాపేట
శనివారం | మే 25, 2024 | www.navatelangana.com

వైభవంగా మహాలక్ష్మీ యాగం

నవతెలంగాణ-మఠంపల్లి

మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహుని తిరుకల్యాణ మహోత్సవంలో భాగంగా శుక్రవారం మహాలక్ష్మీయాగం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీరాజ్యలక్ష్మీ అమ్మవారికి సహస్ర కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.మూలవిరాట్‌కు అభిషేకం, అర్చనాధులు, ప్రభోధి,మంత్రపుష్పనిరాజనములు గావించారు. సాయంత్రం స్వామివారిని కృష్ణానదిలో హంసవాహన ఉత్సవంఏర్పాటు చేశారు. ఈకార్యక్ర మంలో అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, చెన్నూరు విజయ్ కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్,వేద పండి తులు బొర్రా వాసుదేవా చార్యులు, దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు, తూమాటి శ్రీనివాసాచార్యులు,బ్రహ్మాచార్యులు, రామాచార్యులు, పద్మనాభా చార్యులు,లక్ష్మీనర్సింహామూర్తి,బద్రీనాథ్ చార్యులు,ఫణిభూషణమంగాచార్యులు పాల్గొన్నారు.



పేదింటిఆడబిడ్డ పెండ్లికి రూ.15వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ ఎన్టీఆర్ కాలనీలో నివాసం ఉంటున్న ఎం.జనాబ్‌షేక్ ఖలీల్ కూతురు పెండ్లికి ఆర్థికసాయం కోసం బైతుల్ మాల్ కమిటీకి దరఖాస్తు చేసుకున్నారు.శుక్రవారం బైతుల్‌మాల్ కమిటీ తీర్మానం చేసి ఖలీల్ కూతురు వివాహానికి రూ.15 వేల ఆర్థికసాయం కమిటీ తరపున సభ్యుడు మున్నీకి అందజేశారు. ఈ సందర్భంగా బైతుల్ మాల్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆర్థికంగా వెనకబడిన ముస్లిం కుటుం బాల పిల్లల చదువులకు, వివాహం కోసం బైతుల్‌మాల్ కమిటీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో కమిటీ అధ్యక్షుడు షేక్ సలా వుద్దీన్ కార్యదర్శి షేక్ వలి, కోశాధికారి ఎస్కె రసూల్,సభ్యుడు మహమ్మద్ రజాఅలీ పాల్గొన్నారు.



పెన్నా అనంతరామశర్మ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.వెంకటేశ్వరరావు

నవతెలంగాణ కోదాడరూరల్

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పెన్నా అనంతరామశర్మ మృతి ఆ పార్టీకి తీరని లోటని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం తెలంగాణ సాయుధ పోరాటయోధులు పెన్నా అనంతరామశర్మ చిత్రపటానికి పార్టీ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు.నీతికి నిజాయితీకి మారుపేరుగా పెన్న అనంతరామశర్మ జీవించారన్నారు.పార్టీకి మార్గదర్శిగా, ఆచరణవాదిగా పని చేశారని తెలిపారు.కట్టంగూర్ మండలంపిట్టంపల్లిలో జన్మించిన అనంతరామ శర్మ చిన్నప్పటినుంచి ప్రగతిశీలభావాలతో పెరిగారన్నారు.తొలుత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ఆ తర్వాత కమ్యూనిస్టు ఉద్యమం వైపు వచ్చారని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోనూ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.నల్గొండలోని ఎన్జీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి కమ్యూనిస్టు పార్టీలో పూర్తి కాలం కార్యకర్తగా పని చేశారన్నారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తూ అనంతరం సీపీఐ(ఎం) పార్టీలో కీలక నేతగా ఎదిగిన మహానేత శర్మ అన్నారు. ప్రారంభంలో సీపీఐ(ఎం)లో కీలకంగా ఉంటూ దండంపల్లి గ్రామ సర్పంచ్‌గా కూడా రెండు దశాబ్దాలకు పైగా పనిచేసి గ్రామ అభివృద్ధికి విశేషసేవలందించారని చెప్పారు.నల్లగొండ జిల్లాలో పార్టీ విస్తరణ కోసం అహర్నిశల కృషి చేసిన గొప్ప నాయకులన్నారు. నల్గొండ జిల్లా ఉద్యమ నిర్మాతలైన ఐఎస్,మల్లు స్వరాజ్యం, నర్రా రఘువరెడ్డి లాంటి ఉద్దండనేతలతో కలిసి పార్టీలోకి కీలకంగా వ్యవహరించారని తెలిపారు.నల్లగొండ జిల్లాలో కార్మిక ఉద్యమాన్ని పటిష్టం చేసేందుకు సీఐటీయూలో జిల్లా కార్యదర్శిగా చాలాకాలం పని చేశారన్నారు. పట్టణ కార్యదర్శి మిట్టగనుపుల ముత్యాలు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు జె.నర్సింహారావు, జుట్టుకొండబసవయ్య, బెల్లంకొండసత్యనారాయణ, అనంతగిరి మండలకార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, చిలుకూరు మండలకార్యదర్శి నాగటి చినరాములు, మండల కార్యదర్శి అలసగాని బ్రహ్మయ్య, పట్టణ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.



నకిలీ విత్తనాలపై అవగాహన

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలంలోని పాత సూర్యాపేట గ్రామంలో మండల వ్యవసాయ అధికారి దివ్య రైతులకు నకిలీ విత్తనాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయవిస్తరణఅధికారి శివకుమార్, పంచాయతీ కార్యదర్శి స్వప్న, రైతులు పాల్గొన్నారు.

ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటేసి గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్ అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. తీన్మార్‌మల్లన్న ప్రశ్నించే గొంతుక కాదని.. బెదిరించే గొంతుక అని ఆరోపించారు.చాయ్ తాగేందుకు పైసలు పంపండని అడిగిన మల్లన్న న్యూస్‌ఛానల్ పేరుతో బెదిరింపులకు పాల్పడి రూ.కోట్లకు పడగలెత్తాడని ఆరోపించారు.ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటిప్రాధాన్యతా ఓటేసి గెలిపించాలని కోరారు.



మునగాల :నల్లగొండ,ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల శాసనమండలి ఉపఎన్నికల్లో నిరుద్యోగుల గొంతుక ఉన్నత విద్యావేత్త ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మీ మొదటి ప్రాధాన్యతా ఓటేసి గెలిపించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకర అజయ్‌కుమార్ కోరారు. మండలకేంద్రంలో ఆ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తొగరు రమేష్, కార్యదర్శి ఎలక వెంకట్‌రెడ్డి, ఆకుపాముల సింగిల్‌విండో చైర్మెన్ వీరంరెడ్డి రాంరెడ్డి, మునగాల గ్రామశాఖ అధ్యక్షులు ఉడుం కృష్ణ,మండలఉపాధ్యక్షులు నాగిరెడ్డి,మండలఅధికార ప్రతినిధి ఎల్వీ రామయ్య ముకుందాపురంఎంపీటీసీ రామకృష్ణ,దొంగరిశ్రీనివాసరావు, కాసర్ల రంగన్న పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి ఎస్ఐ సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో కొక్యనాయక్ తండాలో శుక్రవారం పోలీసు కళాబృందం వారిచే ప్రజలకు సైబర్‌నేరాలపై మహిళల,విద్యార్థుల రక్షణ, చట్టాలు, విద్యా విధానాలు, సమస్యలను అధిగమించడం, సోషల్‌మీడియా, ఇంటర్నెట్ సద్వినియోగం లాంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఒత్తిడి అధిగమించి లక్ష్యాలను చేరు కోవాల న్నారు.లక్ష్యం కోసం కృషి చేయాలని, నకిలీ విత్తనాలపై,నాటుసారాపై పోలీస్ కళాబృందం సభ్యులు పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ మహిళల రక్షణపై పటిష్టంగా పని చేస్తున్నామని తెలిపారు.గ్రామాల్లో ఎలాంటి సమస్యలొచ్చినా శాంతిభద్రతలకు ఆటంకం కలిగించకుండా పరిష్కరించుకోవాలన్నారు. చట్టాలను చేతుల్లోకి తీసుకోకుండా వాటిని గౌరవించి పోలీస్ వారికి తెలియపర్చాలన్నారు. ఇంటర్నెట్‌ను వీలైనంత పరిధిలోనే సద్వినియోగం చేసుకోవాలని, సోషల్ మీడియాలో ఎవరినైనా ఉద్దేశించి అభ్యంతరకరమైన పోస్టులు పెట్టొద్దన్నారు.సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావొద్దన్నారు.వ్యక్తిగతవివరాలు, బ్యాంక్‌ఖాతా, ఏటీఎంకార్డు వివరాలను ఇతరు లకు తెలపొద్దన్నారు.. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు వేధింపులపై 100కు డయల్ చేసి సమాచారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్ హేమచంద్రపిల్లే, కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య గోపి, కృష్ణాచారి, గురులింగం, గ్రామస్తులు పాల్గొన్నారు.



తీన్మార్ మల్లన్నకు ఓటు వేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓటు వేయాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక జిల్లా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు ప్రిపేరవుతున్న నిరుద్యోగ యువతను ఆయన కలిసి మాట్లాడారు.ఎన్నికల కోడ్ తర్వాత మరిన్ని ఉద్యోగ నోటిఫికేషన్లను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మహిళలు తాము కుర్చీలు, ప్యాడ్ లేక పోవడం వలన ఇబ్బందులు పడుతున్నా మని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఆయన స్పందిస్తూ వంద కుర్చీలు, ప్యాడ్‌లను తన సొంతఖర్చులతో కొనుగోలు చేసి గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువతకు వెంటనే అందజేస్తానని ప్రకటించారు.స్థానిక దుకాణదారులతో మాట్లాడి గ్రంథాలయానికి కుర్చీలు వెంటనే సరఫరా చేయాలని చెప్పడంతో మహిళలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి మాట్లాడుతూ తాను పదవ తరగతి నుండి ఇంజనీరింగ్ వరకు గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినని పేర్కొన్నారు. అమెరికాలో ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉన్నతమైన స్థాయిలో పనిచేసిన తాను సూర్యాపేటలో యువత కోసం నియోజకవర్గంలో అందుబాటులో వున్నానని చెప్పారు. గ్రంథాలయంలో సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొప్పులవేణారెడ్డి, పట్టణ అధ్యక్షులు అంజద్‌అలీ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్లు బైరు శైలేందర్, అనంతుల యాదగిరి, కుంభం రాజేందర్, బచ్చలకూరి శ్రీనివాస్, వేములకొండ పద్మ, గండూరి రమేశ్, ఆలేటి మాణిక్యం,ఇస్రార్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



అదేవిధంగా ప్రయివేట్‌సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు, సిబ్బంది పట్టభద్రుల ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు.స్థానిక తన నివాసంలో నిర్వహించిన ప్రయివేట్, ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తీన్మార్ మల్లన్న తన ఛానల్‌ను ఒక ఆయుధంగా చేసుకుని బీఆర్ఎస్ పార్టీపై, అప్పటి సీఎం కేసీఆర్‌పై అలుపెరుగని పోరాటం చేశారని పేర్కొన్నారు. తాను పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మెన్‌గా క్యాబినెట్ హోదా పదవిలో వున్నానని, సూర్యా పేట ప్రాంతం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పెద్దిరెడ్డి రాజా, కౌన్సిలర్ షఫీ, ప్రముఖ వైద్యులు ఊర రామ్మూర్తి, నాయకులు జ్యోతి కర్నాకర్, రమేశ్‌నాయుడు, నిమ్మలవెంకన్న, తండుశ్రీనివాస్, వల్దాస్ దేవేందర్, ధర్మానాయక్ పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ తోటలను సాగు చేయండి

నవతెలంగాణ-అర్వపల్లి

లాభదాయకమైన ఆయిల్‌ఫామ్ తోటలను సాగు చేసినట్టయితే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ జిల్లా మేనేజర్ జె.హరీష్ అన్నారు. మండలంలోని అడివెంల గ్రామంలో మన్నెం సదశివా ఒడ్డి సాగు చేస్తున్న తోటలను శుక్రవారం ఆయన సందర్శించి మాట్లాడారు. నీటి వసతి ఉన్న రైతులు ప్రభుత్వం అందించే రాయితీలు సద్వినియోగం చేసుకుని ఆయిల్‌ఫామ్ తోటలు సాగు చేయాలని కోరారు.నాలుగేండ్ల తర్వాత ఆయిల్‌ఫామ్ తోటలనుండి ప్రతినెలా దిగుబడి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జూనియర్ మేనేజర్ వి.శశికుమార్, క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, ఆయిల్ ఫామ్ ప్రోగ్రెసివ్ రైతులు మన్నెం సదశివారెడ్డి, ముదిరెడ్డి సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

లిఫ్ట్ మరమ్మతులు తొందరలో పూర్తిచేయాలి

- ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ రమేశ్‌బాబు

నవతెలంగాణ-చింతలపాలెం

లిఫ్ట్ మరమ్మతులు తొందరలో పూర్తిచేయాలని ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ రమేశ్‌బాబు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలపరిధిలోని శివగంగా లిఫ్ట్ మరమ్మతులు పరిశీలించి అనంతరం మాట్లాడుతూ లిఫ్ట్ పైపులైన్ పగిలినా చోట కొత్తవి వేయాలన్నారు.మిషన్లు ఏమైనా ప్రాబ్లమ్స్ ఉన్న వాటిని వెంటనే రిపేర్‌చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. రైతులు అందరూ కూడా కాంట్రాక్టర్లకు సహకరించాలని, అందరూ కలిసికట్టుగా ఉండి లిఫ్ట్ సక్రమంగా నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ నర్సింహారావు, ఈఈ శ్రీనివాస్, డీఈ స్వామి, కాంట్రాక్టర్ ప్రవీణ్, ఏఈలు, లిఫ్ట్ చైర్మెన్ వెంకట్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



నిరుపేద కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-నేరేడుచర్ల

లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి శుక్రవారం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వికలాంగుడు పెద్దపంగు అచ్చయ్య కుటుంబం చాలా దీనావస్థలో ఉండడంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.10వేలు సమీకరించి కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టు మధు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఎప్పుడు మానవతా దృక్పథంతో స్పందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి రామస్వామి, షేక్‌యూసుఫ్, వెంకన్న,చిత్రం విశ్వనాథ్, కరెంట్ ఖాదర్ భాషా, మచ్చ సైదులు, పాస్టర్ మోహన్, ప్రకాష్ పాల్గొన్నారు.



మైక్రోఅబ్జర్వర్ల పాత్ర కీలకం

- పోలింగ్‌కేంద్రాల్లో నిబద్ధతతో పనిచేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నిక ప్రశాంత వాతావరణంలో జరగాలని, ఆదిశగా మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ నెల 27న జరిగే శాసన మండలి పట్టభద్రుల ఉపఎన్నిక సందర్భంగా మైక్రో అబ్జర్వర్లతో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీహెచ్.ప్రియాంకతో కలిసి కలెక్టర్ మాట్లాడారు.పోలింగ్‌రోజున చెక్‌లిస్ట్ ప్రకారం ప్రతిఅంశాన్ని పరిశీలించుకోవాలని, అలాగే ఓటర్లు ఎక్కువగా ఎపిక్ కార్డులు వినియోగించుకునేలా చూడాలన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన 12 గుర్తింపుకార్డులు చూపించి ఓటుహక్కును సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు.జిల్లాలో 71 కేంద్రాలు ఏర్పాటు చేయగా వాటిలోని 22 కేంద్రాల్లో 800 మంది ఓటర్లు ఉన్నారన్నారు.అక్కడ రెండు జంబోబాక్స్‌లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.అన్నికేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ పెడ్తామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో జరిగే ప్రతి అంశాన్ని పీఓ డైరీలో నమోదయ్యేలా చూడాలని,సీలింగ్ ప్రాసెస్‌ను నిశితంగా పరిశీలించాలని సూచించారు.పోలింగ్‌కేంద్రాలకు 26న నియమించిన సిబ్బందితో కేంద్రాలకు వెళ్లాల్సి ఉంటుందన్నారు.ముఖ్యంగా ఎన్నికల్లో నియమించిన అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు.తదుపరి మాస్టర్ ట్రైనర్లు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోలింగ్‌రోజు చేపట్టే విధివిధానాలను వివరించారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారిఏడీఏ శ్రీధర్‌రెడ్డి,ఎల్‌డీఎం బాపూజీ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, మాస్టర్ ట్రైనర్లు రమేశ్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



తీన్మార్ మల్లన్నను గెలిపించండి

నవతెలంగాణ కోదాడరూరల్

నల్గొండ,ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించిన పార్టీ నియోజకవర్గస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి జరగనున్న శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి పట్టభద్రులు పట్టం కట్టాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో లౌకిక విలువలు, ప్రజాస్వామ్యం కోసం, ఇండియా బ్లాక్ భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామన్నారు. విద్యావంతులు, మేధావులు,ఉపాధ్యాయులు,ఉద్యోగులు, కార్మికులు, యువతి, యువకులు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలని మతోన్మాద బీజేపీని ఓడించాలని కోరారు. తీన్మార్‌మల్లన్న గెలవడం ద్వారా యువతి, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల పెరుగుతాయన్నారు.అవకాశవాద రాజకీయాలకు పాల్పడే వారిని ఓడించి నిరంతరం ప్రజాసమస్యలపై గళమెత్తే తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఆపార్టీ పట్టణ కార్యదర్శి మిట్టగనుపుల ముత్యాలు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఆపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు జె.నర్సింహారావు, జుట్టుకొండ బసవయ్య, బెల్లంకొండ సత్యనారాయణ, చిలుకూరు మండల కార్యదర్శి నాగటి చినరాములు, అనంతగిరి మండల కార్యదర్శి రాపోలుసూర్యనారాయణ, రూరల్ మండలం కార్యదర్శి ఆలసగాని బ్రహ్మయ్య, పట్టణ కమిటీ సభ్యులు దాసరిశ్రీనివాస్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్‌జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ కోరారు. నియోజకవర్గ కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు.ఈ మేరకు ప్రజాసమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగిన తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించి శాసనమండలికి పంపిస్తే సమాజానికి ఎంతో ఉపయోగపడతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కటకం వెంకటేశ్వర్లు, ముత్యాలవెంకటేశ్వర్లు, కటకం ఉప్పలయ్య, బొంకూరిరమేశ్,మల్లెపాక సుమన్, బొంకూరి నాగయ్య,మల్లెపాక చంద్రయ్య, కటకం శ్రీను,మస్తాన్,కట్ల మల్లయ్య పాల్గొన్నారు.

చిలుకూరు : సీపీఐ(ఎం), సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి నాగటి రాములు కోరారు.మండలంలోని బేతవోలు గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నారసాని వెంకటేశ్వర్లు, బత్తిని వెంకటయ్య, లింగయ్య, పిల్లివీరమల్లు, గట్టులింగయ్య, యాదాల వీరస్వామి, అమరబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణ కోసం షీ టీమ్స్



నవతెలంగాణ-సూర్యాపేట

మహిళల రక్షణ కోసం షీ టీమ్స్ పనిచేస్తుందని జిల్లా షీ టీం ఎస్సై ప్రవీణ్‌కుమార్ అన్నారు.శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మహిళలభద్రత గురించి పోలీసు కళాబృందం ద్వారా నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహిళల భద్రత రక్షణ,మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించాలని కోరారు. సోషల్ మీడియా, ఇంటర్నెట్ ద్వారా జరిగే నేరాలపై కూడా మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.జిల్లా పోలీస్ ఏఆర్ అడిషనల్ ఎస్పీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ మహిళల రక్షణపై పటిష్టంగా పని చేస్తున్నామని, మహిళలు సమస్యలు ఉంటే షీ టీమ్స్ దృష్టికి 100 నెంబర్‌కు కాల్ చేసి తెలియజేయాలన్నారు.మానసికధైర్యం కలిగి ఉండాలని, అనుకూల, ప్రతికూల సమయాల్లో స్పందించేలా అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురికావద్దన్నారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా,ఏటీఎం కార్డ్ వివరాలు,ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దన్నారు. ఇతరులు ఆశ చూపితే వారికి ఆకర్షితులు కావద్దని కోరారు. మెసేజ్‌లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని సూచించారు. సైబర్‌మోసాలపై 1930 టోల్ ఫ్రీనెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు.ఈ సందర్భంగా పోలీసు కళాబృందం వారు సాంస్కృతిక, జానపద కార్యక్రమాలతో సామాజిక అంశాలపై మహిళలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, ఆర్ఓ జ్ఞానేశ్వరి, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ శ్వేత, సూర్యాపేట షీ టీం ఏఎస్ఐ సాలయ్య, షీటీం హెడ్ కానిస్టేబుల్ యల్లారెడ్డి, మహిళా సంఘాల ప్రతినిధులు, కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య, గోపి,చారి, క్రిష్ణ,గురులింగం, నాగార్జున పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే మంత్రి ఉత్తమ్‌పై ఆరోపణలు

నవతెలంగాణ-కోదాడరూరల్

రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డిపై బీజేపీ ఎమ్మెల్యే, శాసనసభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నడిగూడెం ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బూతుకూరు వెంకటరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు.నీతి, నిజాయితీ, క్రమశిక్షణకు మారుపేరైన ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ వార్తల్లో నిలవాలనుకోవడం మహేశ్వర్‌రెడ్డికి తగదన్నారు.ఇటువంటి ఆరోపణలు ప్రజాగ్రహానికి గురి చేస్తాయని హెచ్చరించారు.మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా నిజాయితీకి మారు పేరైన రూపమైన భారీ నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి పై బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి ఆధారాలు లేకుండా అవినీతి ఆరోపణలు చేయడం తగదని కోదాడ జెడ్పీటీసీ మందలపు కృష్ణాకుమారి శేషు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.30ఏండ్లుగా ఉత్తమ్ దంపతులు కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో అవినీతి మచ్చలేకుండా అభివృద్ధే లక్ష్యంగా పనిచేసుకుంటూ ముందుకెళ్తున్నారని తెలిపారు.

మొదటి రోజు ప్రశాంతంగా ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

నవతెలంగాణ-తిరుమలగిరి

రాష్ట్రంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నేటి నుంచి ప్రారంభమయ్యాయి.ఈ మేరకు తిరుమలగిరి మండల కేంద్రంలో మోడల్‌స్కూల్ (అనంతారం) ఒక్క పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఉదయం మొదటి సంవత్సరం విద్యార్థులు జనరల్ విభాగంలో 77 మంది విద్యార్థులకు గాను 71 మంది విద్యార్థులు హాజరై 06 గురు విద్యార్థులు గైర్హాజరయ్యారు, ఒకేషనల్ విభాగంలో 41 మంది విద్యార్థులకు గాను 35 మంది విద్యార్థులు హాజరై 06 విద్యార్థులు గైర్హాజరయ్యారు. అదేవిధంగా మధ్యాహ్నం ద్వితీయ సంవత్సర విద్యార్థులు జనరల్ విభాగంలో 56 మంది విద్యార్థులకు గాను 55 మంది విద్యార్థులు హాజరుకాగా 01 విద్యార్థి గైర్హాజరయ్యారు.ఒకేషనల్ విభాగంలో 23 మంది విద్యార్థులకు 21 మంది విద్యార్థులు హాజరై 02 విద్యార్థులు గైర్హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ వేముల బాలరాజు తెలిపారు.ఉదయం మధ్యాహ్నం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించామని డీఈఓ అశోక్ తెలిపారు.



స్విమ్మింగ్ పోటీల్లో శిల్ప శ్రీనివాస్‌కు పసిడి, కాంస్య పతకాలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పాన్ ఇండియా మాస్టర్ గేమ్స్ ఫెడరేషన్ వారు ఈనెల 22,23వ తేదీలలో సికింద్రాబాద్‌లోని జీహెచ్ఎంసీ స్విమ్మింగ్‌పూల్‌లో నిర్వహించిన సిమ్మింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో హుజూర్‌నగర్ పట్టణవాసి శిల్ప శ్రీనివాస్ 200 మీటర్ల పోటీలో పసిడిపతకం, బ్రెస్ట్ స్ట్రోక్ 200 మీటర్ల పోటీలో కాంస్య పతకం,బ్లాక్ స్ట్రోక్ 100 మీటర్ల పోటీలో కాంస్యపతకం సాధించారు.స్విమ్మింగ్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు కోచ్ దంపతులు పొట్టబత్తిన పాండురంగారావు లక్ష్మి, సీనియర్ స్విమ్మింగ్ అసోసియేషన్ సభ్యులు వీరస్వామి, నర్సింహారావు, ఉపేందర్‌రెడ్డి, కొండయ్య, భిక్షం, జనార్దన్, కోటిరెడ్డి, కోతిసంపత్‌రెడ్డి, జంపాల శ్రీను, లింగయ్య, ఎం.నర్సయ్య అభినందించారు.ఈ సందర్భంగా విజేత శిల్ప శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.



'డీలర్ల వద్దే విత్తనాలు కొనాలి'

నవతెలంగాణ-మునగాల

లైసెన్సు కలిగిన డీలర్ల నుంచే విత్తనాలను కొనుగోలు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బాణోత్ అనిల్‌కుమార్ సూచించారు.శుక్రవారం మండలపరిధిలోని తిమ్మారెడ్డిగూడెం,గణపవరం గ్రామాల్లో విత్తనాల కొనుగోళ్లలో పాటించాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్ల నుంచి విత్తనాలు కొనడం ద్వారా పంటనష్టం జరిగినపుడు కంపెనీ నుండి నష్టపరిహారం పొందొచ్చన్నారు.సరైన ప్యాకింగ్, సీలు,లేబుల్ ధృవీకరణపత్రంతో ఉన్న వాటినే కొనుగోలు చేయా లన్నారు.విత్తన సంచులపై విత్తనరకం, ల్యాబ్‌నెంబర్, గడువు తేది తదితర వివరాలు సరిగ్గా ఉన్నాయో ..లేదో చూసుకోవాలన్నారు.విత్తనాన్ని కొనుగోలు చేసిన తర్వాత డీలర్ నుండి బిల్లుపై సంతకం తీసుకోవాలన్నారు.హైబ్రీడ్ విత్తనం కొనుగోలు చేసేటప్పుడు విత్తనరకం, భౌతికస్వచ్ఛత, మొలకెత్తే స్వభావం,జన్యుపరమైన నాణ్యత లేబుల్ మీద ఉన్నాయో లేదో గమనించాలని తెలిపారు.విత్తనంలో ఏదైనాలోపం ఉంటే దుకాణదారుడు విత్తనాన్ని మార్చి ఇవ్వకపోతే సదరు డీలర్‌పై వ్యవసాయశాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. ప్యాకింగ్ లేని, సీల్ తీసి ఉన్న విత్తనసంచులు, పగిలిన విత్తన ప్యాకెట్లు,మూతలు తీసిన డబ్బాల్లోని విత్తనాలను కొనుగోలు చేయొద్దన్నారు.విత్తన బస్తాలపై ముద్రించిన ఎమ్మార్పీ ధరల కొనుగోలు చేయాలని కోరారు.బీటీ 1,2 రకం విత్తనాలకు మాత్రమే ప్రభుత్వ అనుమతి ఉందన్నారు.బీటీ-3,రౌండప్‌బీటీ విత్తనరకాలకు అనుమతి లేదన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి ముస్తఫా పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : వానాకాలం సీజన్ ప్రారంభమవనున్న తరుణంలో ఎరువుల దుకాణాల యజమానులు గ్రామాలలో నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్ అన్నారు. మండలపరిధిలోని నూర్జహన్‌పేట, మాచారం గ్రామాలలో రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. రైతులకు పలుసూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు మనోజ్, కారింగుల గోపి, సుష్మాస్వరాజ్, సంధ్య, రేణుక పాల్గొన్నారు.

చింతలపాలెం: నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని ఏఈ శ్రీనివాస్ తెలిపారు.మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.విత్తనాలు కొనేవారు రశీదు తీసుకోవాలని, మీ గ్రామంలో, మండలంలో, జిల్లాలో కానీ, ఆధీకృత విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనాలన్నారు. తయారైనా తేదీ, కాలంముగిసిన తేదీ చూసుకోవాలన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే వేముల



నవతెలంగాణ-రామన్నపేట

మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప గురు స్వామి కాలేరు వీరేష్ అకస్మికంగా మృతి చెందడంతో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని శుక్రవారం మండల కేంద్రంలో ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢసానుభూతి తెలిపి ఆర్థిక సాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, మాజీ సర్పంచ్ ఆకవరపు మధుబాబు, ఎంపీటీసీ రేహాన్, నాయకులు గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్, జేల్లా వెంకటేష్, సాల్వేరు లింగం, మినుముల సందీప్, కేశవదాసు వెంకటేశం, పెద్దగోని వెంకటేశం, ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్‌గా ఈశ్వర్‌గౌడ్



నవతెలంగాణ-చౌటుప్పల్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్‌టీఐ డిపార్ట్ మెంట్ ఛైర్మన్ పున్నం అశోక్‌గౌడ్ శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన అడ్వకేట్ తొర్పునూరి ఈశ్వర్‌గౌడ్‌ను తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్‌గా నియమిస్తూ ఉత్తర్వు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్, బీజేపీ నాయకులు.. ఉనికి కోసమే ప్రభుత్వంపై విమర్శలు

- అధికారంపోయిందన్న అక్కతో హరీష్ రావు
- ఉనికి కాపాడుకునేందుకే కిషన్ రెడ్డి
- ట్యాక్స్ కట్టి బీజేపీ వద్ద టికెట్ తెచ్చుకున్న మహేశ్వర్ రెడ్డి
- ధాన్యం కొనుగోలు ఇబ్బందులకు కారణం బీఆర్ఎస్ , బీజేపీ పార్టీలే
- తీన్మార్ మల్లన్నను గెలిపించండి
- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-ఆలేరు

బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావు అధికారం కోల్పోయిందని అక్కసుతో, బీజేపీ ఉనికి కోసం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ట్యాక్స్‌లు కట్టిన అనుభవం ఉన్న బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం నవతెలంగాణతో ప్రత్యేకంగా ఆయన మాట్లాడారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేత హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 150 రోజులు అయిందో కాలేదు అప్పుడే లేనిపోని అసత్యాలతో ప్రజల్లో ఆధారాలు లేని మాటలు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క సీటు కూడా రాని పరిస్థితి నెలకొనడంతో మతిభ్రమించి అబద్ధాలు చెప్పి ప్రజలను పక్క దారి పట్టిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుంపటిలో నెట్టి ఆ పార్టీ నాయకులు వేల కోట్లు సంపాదించుకున్నారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే 20 రోజుల ముందుగానే కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రారంభించిందని గుర్తుచేశారు.

ధాన్యం కొనుగోలు ఇబ్బందులకు కారణం బీఆర్ఎస్ , బీజేపీ పార్టీలే

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తున్న హరీష్ రావు రైస్ మిల్లు యజమానులతో గోడౌన్లను సందర్శిస్తే గత యాసంగి ఒడ్లు నిలువ ఉండడానికి బీఆర్ఎస్ ప్రభుత్వమే అనే విషయం తేటతెల్లమవుతుందన్నారు. ప్రస్తుతం కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు కూడా స్థలాలు లేకపోవడం కూడా వడ్లు కొనుగోలు చేయడానికి మిల్లర్లు వెనుకాడుతున్న విషయం కారణమన్నారు. ప్రజల్లో ఈ విషయాన్ని చెప్పడం లేదన్నారు తిరిగి తామే అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుడు పగటి కలలు కనీ కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎఫ్‌సిఐకి బియ్యం మిల్లర్ల ద్వారా పెట్టించలేదన్నారు. చైనా నుండి అత్యాధునిక బియ్యం ఆడించే మిషనరీలను తెప్పించి జిల్లా కో యూనిట్ తమ అనుకూల మిల్లర్లకు సబ్సిడీతో యంత్రాలు ఇప్పించే ప్రయత్నం చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. కేంద్రం కొనుగోలు చేయకున్నా. వడ్లని బియ్యంగా మార్చి అమ్ముతామని చెప్పిన మాటలు గుర్తుతెచ్చుకోవాలన్నారు ప్రస్తుత పరిస్థితికి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కారణమని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయడానికి ముందుకు రాకపోవడం అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వల్ల లక్షల టన్నుల్లో వడ్లు గోడౌన్లో నిల్వ కారణమయ్యారని ప్రజలు తెలుసుకోవాలన్నారు.

ఆర్థిక సంక్షోభం అంటూ కిషన్ రెడ్డి కొత్త రాగం

బీజేపీ నేత కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక సంక్షేమం త్వరలోనే రాబోతుందంటూ ఖమ్మం వరంగల్ నల్లగొండ పట్టభద్రుల ఎన్నికల్లో చేసిన ప్రకటనలు గూర్చి ప్రస్తావిస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ మిషన్ కాకతీయ కాళేశ్వరం ప్రాజెక్టు లతో అప్పులు చేసి మరివేల కోట్లు దండుకుంటే కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండి రెండు పార్టీల మధ్య ఉన్న రహస్య అవగాహన వల్ల ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. కాళేశ్వరం కట్టిన కాంట్రాక్టర్ వద్ద ఎలక్ట్రోల్ బాండ్ల రూపేనా డబ్బులు తీసుకున్న విషయం ప్రజలందరికీ తెలుసునన్నారు. కేంద్ర మంత్రిగా ఉన్న మీరు ఐటిఐఆర్ ప్రాజెక్టు గుజరాత్ తరలిపోతుంటే చూస్తూ ఊరుకున్నారని ,విభజన హామీలు కోసం ఏ మాత్రం కృషి చేయలేని మంత్రివర్యులు మీరు కోరుకుంటున్నట్లు ఆర్థిక సంక్షోభం వస్తే దానికి బాధ్యత మీది కూడా ఉంటుందని తెలుసుకో అన్నారు .

బీజేపీకి ట్యాక్స్ కట్టి టికెట్ తెచ్చుకున్న మహేశ్వర్ రెడ్డి

బీజేపీ ఎల్పీ నేత బీజేపీ పార్టీలో చేరేందుకు ఆ పార్టీ చెప్పిన ట్యాక్స్ కట్టి టికెట్ తెచ్చుకొని గెలిచాక బీజేపీలో ఎందరో సీనియర్లు ఉన్న తనకు శాసనసభ పక్ష నేతగా పదవి తెచ్చుకోవడంలో ట్యాక్స్ బాగా పని చేసిందని అందుకే యు ట్యాక్స్ అని ఆ ట్యాక్స్ అని ఈ ట్యాక్స్ అని మీడియాలో పబ్లిక్ లో పబ్లిసిటీ కోసం వారు చిల్లర మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు .పౌరసరఫరాల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పై యు ట్యాక్స్ అంటూ చేసిన ఆరోపణలలో ఏమాత్రం నిజం లేదని త్వరలో బయటపెడతామన్నారు. ప్రజల్లో తన పేరు చర్చ జరిగేందుకు ఇదొక చీఫ్ ట్రిక్స్ ప్రజలు తెలుసుకోవాలన్నారు .త్వరలో ఎందుకు ప్రెస్ మీట్ పెట్టిన రోజే ఎందుకు బయట పెట్టలేదని ప్రశ్నించారు.

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను చూస్తుంటే ప్రజలకు మొరిగే కుక్క కరవదని కరిచే కుక్క మొరగదని సామెత ఈ పార్టీలకు కరెక్టుగా సూట్ అవుతాయని ప్రజలకు వాస్తవాలు తెలుపకుండా ఆధారాలు లేకుండా నూటికి ఏది పడితే అది మాట్లాడం సరైనది కాదన్నారు. ప్రజలు ఈ మాటలు 10 ఏండ్లు నమ్మి మోసపోయారన్నారు. పదేపదే మోసపోవడానికి ప్రజలు గొర్రెలు కారని జ్ఞానం ఉన్న మనుషులని తెలుసుకోవాలన్నారు.

ప్రశ్నించే గొంతుక మల్లన్న గెలిపించండి

ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎన్నికల్లో పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నను పట్టభద్రులు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికలు మధ్యంతరంగా రావడానికి బీఆర్ఎస్ పార్టీ కారణమని, పల్లా రాజేశ్వర్ రెడ్డి తనకు ఆరు సంవత్సరాలకు ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే దాన్ని కాలరాశి బీఆర్ఎస్ పార్టీ గెలిస్తే మంత్రి అవుదామని ఎమ్మెల్యేగా పోటీ చేశాడన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు డిపాజిట్లు కూడా దక్కనియొద్దని చామల కిరణ్ కుమార్ రెడ్డికోరారు.

రేవంత్‌రెడ్డి రైతు నాయకుడు కాదు..రియల్‌ఎస్టేట్ వ్యాపారీ

- కేసీఆర్ ప్రభుత్వం రైతుల పరిస్థితి ఎలా ఉంది..ఇప్పుడెలా ఉంది
- పట్టభద్రులు ఆలోచించి ప్రశ్నించే వ్యక్తి రాకేశ్‌రెడ్డికి ఓటేయండి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

రేవంత్‌రెడ్డి రైతు నాయకుడు కాదని రియల్‌ఎస్టేట్ వ్యాపారి అని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతుల పరిస్థితి ఎలా ఉంది.. ఇప్పుడు ఎలా ఉందో మీరే చూస్తున్నారుగా అని అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మండలంలోని దామెర గ్రామంలోని ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన పట్టభద్రుల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ 9రుణ మాఫీ పై మొదటి సంతకం అని ఇప్పటికి అ ఊసే లేదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో BRS అభ్యర్థి గెలిస్తే శాసన మండలిలో రైతు బిడ్డగా ప్రశ్నించే గొంతుక ఉంటుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మోసం జరిగింది... మునుగోడు పట్టభద్ర లారా అలోచించి మీరు ప్రశ్నించే నాయకుని ఎంచుకోవాలి అని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి రైతు నాయకుడు కాదని, రియల్ ఎస్టేట్ వ్యాపారి ..ఏ ముఖ్య మంత్రి అయినా రాష్టం అప్పులో ఉంది అని చెపుతడా అని అన్నారు. రాజా గోపాల్ రెడ్డి ఎన్ని పార్టీలు మారిండన్నారు.ఇంటికి ఇంటికి నీళ్ల ఇచ్చిన నాయకులు మన కేసీఆర్ అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా లో ఫ్లోరోసిస్ మహమ్మారి తరిమి కొట్టింది కేసీఆర్ కాదా అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా లో 65 సంవత్సరాలుల్లో ఒక మెడికల్ కాలేజ్ లేకుండే, కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక నల్గొండ జిల్లా లో మూడు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసినది కేసీఆర్ కాదా అన్నారు. రేవంత్‌రెడ్డి ఆడపిల్లల పెండ్లికి తులం బంగారం ఇస్తాన్నారకానీ తులం ఇనుము కూడా ఇవ్వడన్నారు. నిరుద్యోగ లకు 2లక్షల ఉద్యోగలు ఇస్తా అని ఇప్పటిదాకా ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. రేవంత్ రెడ్డి లాంటి ఇంద్ర జాలికున్ని ఎక్కడ చూడలేదన్నారు. రాత పరీక్షలు లేవు, నోటిఫికేషన్ లేవు కానీ 30వేల ఉద్యోగాలు ఇచ్చిన అని దొంగ మాటలు చేప్తుండన్నారు. అభ్యర్థి మల్లన్న మోసగాడని, 420హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి గట్టి దెబ్బ కొట్టాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగుల సమస్యలపై పోరాడాలంటే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో అలోచించి ఓటు వేస్తే కాంగ్రెస్ పార్టీ కి మొదటి హెచ్చరిక చేసినట్లవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మాజీ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ చండూరు జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం చౌటుప్పల్ మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ మాజీ జడ్పిటిసి పెద్దిరెడ్డి బుచ్చిరెడ్డి పిఎసిఎస్ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి జిల్లా కార్మిక సంఘం అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి చిన్నెం బాలరాజు కురుమ మండల నాయకులు ఉప్పు కృష్ణ,బాతరాజు యాదయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్ 101వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

- టీడీపీ మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య



నవతెలంగాణ-చౌటుప్పల్

స్వర్గీయ నందమూరి తారకరామారావు 101వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 28న పట్టణకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 101వ జయంతిని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ ప్రధానకార్యదర్శి వర్కాల వెంకటేశంగౌడ్, నాయకులు నల్ల పర్వతాలుయాదవ్, సుంకరి జంగయ్యగౌడ్, పాశం రఘుపతి పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల న్యాయ నిర్ణయితల ఎంపిక

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

జోగులాంబ గద్వాల జిల్లాలో ఈనెల 19 నుండి 21వ తేదీ వరకు గద్వాలలోని బృందావన్ గార్డెన్ లో తెలంగాణ స్టేట్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో టైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు తైక్వాండో క్రీడల్లోని కొరిగీ ఫైట్ పూమ్ బ్లాక్ బెల్ట్ క్రీడాంశం విభాగాల్లో జాతీయస్థాయి న్యాయ నిర్ణయితల ట్రైనింగ్ ఈ మూడు రోజులు ఇంటర్నేషనల్ కొరికి , పూమ్స్ రిఫరీ మాస్టర్ తిరుమల్ జైపాల్ బ్లాక్ బెల్ట్ 6వ డాన్ ఈ యొక్క ట్రైనింగ్ , ఎగ్జామినేర్ గా పాల్గొన్నగా , బ్లాక్ బెల్ట్ పరీక్షలు కూడా నిర్వహించారు. అందులో యాదాద్రి జిల్లా వాసులైనటువంటి, తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా సెక్రెటరీ కొండ్రెడ్డి శ్రీకాంత్, ట్రెజరర్ ఓరుగంటి రవికుమార్, టి సాయి, సాదు బివికె సుహాస్ అర్హతలు సాధించి జాతీయస్థాయి న్యాయ నిర్ణయితలుగా ఎంపికయ్యారు.

ఎన్‌హెచ్‌ఆర్‌సీజిల్లా అధ్యక్షునిగా సగ్గు లక్ష్మణ్

నవతెలంగాణ-రాజాపేట

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షునిగా రాజాపేట మండల కేంద్రానికి చెందిన ఉన్నత విద్యా వంతులు ,సామాజిక ఉద్యమకారులు సగ్గు లక్ష్మణ్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య నియామక పత్రం శుక్రవారం అందజేశారు. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ సంస్థ విధివిధానాలకు అనుగుణంగా జాతీయ రాష్ట్ర కమిటీ ఆదేశాలను అనుసరించి పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సగ్గు లక్ష్మణ్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, జోనల్ కో కన్వీనర్ జంగిటి నరేష్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఉచిత శ్రీకాంత్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నల్లమల్ల గిరి ప్రసాద్ వర్ధంతి

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండల కేంద్రంలోని సీపీఐ ఆధ్వర్యంలో నల్లమల్ల గిరి ప్రసాద్ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆ పార్టీ మండల కార్యదర్శి అన్నేమైన వెంకటేష్ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,తెలంగాణ సాయుధ పోరాట యోధులు ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ గిరి ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ భారతమ్మ, ఉడుత మైసయ్య, ఏడుజెర్ల సాయిలు ,మురళి పాల్గొన్నారు.

నాగిరెడ్డిపల్లిలో గోదాం ఏర్పాటుతో సకాలంలో రైతులకు ఎరువులు

- కలెక్టర్ హనుమంతు కే జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

నాగిరెడ్డిపల్లి వేర్ హౌజింగ్ గోదాములో ఎరువుల రేక్ పాయింట్ ఏర్పాటు కావడం వల్ల రైతులకు సకాలంలో ఎరువులు అందుతాయని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అన్నారు. శుక్రవారం భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి లోని గోదాంలో ఎల్ఎన్ఎస్ఇన్ ఫ్రా వారి ఎరువుల రేక్ పాయింట్ ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులకు సకాలంలో ఎరువులు అందించేందుకు ఎరువుల రేక్ పాయింట్ ప్రారంభించుకుంటున్నామన్నారు. దీనికి సహకరించిన అందరికి, కోరమాండల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో నాలుగున్నర లక్షల ఎకరాల వరకు సాగు చేస్తున్నట్టు తెలిపారు. అందుకోసం 80 వేల మెట్రిక్ టన్నుల ఎరువులకు పైగా అవసరమవుతాయని, ఇంతవరకు ఉమ్మడి జిల్లా మిర్యాలగూడ రేక్ పాయింట్ నుండి, సనత్ నగర్ రేక్ పాయింట్ నుండి ఎరువులు వచ్చేవని, ఇప్పుడు మన జిల్లాలో రైతాంగానికి దగ్గరగా వచ్చిందని, తద్వారా రైతులు సకాలంలో ఎరువులు పొందవచ్చునని తెలిపారు. రైతులు రాబోయే వానాకాలం పంటలకు ఇప్పటి నుండే ఏర్పాట్లు చేసుకుంటున్నారని, ఆథరైజ్డ్ డీలర్ల వద్ద మాత్రమే రైతులు విత్తనాలు ఖరీదు చేయాలని, తప్పనిసరిగా బిల్లు రశీదులు తీసుకోవాలని, సీజను పూర్తయ్యే వరకు రశీదులు దగ్గర వుంచుకోవాలని, పంటకు సంబంధించి ఏమైనా నష్టం వాటిల్లితే వాటి ద్వారా చర్యలు తీసుకోవచ్చునని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ మాట్లాడుతూ జిల్లా కలెక్టరు గతంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ పనిచేసినప్పుడు రేక్ పాయింట్ జిల్లాకు రావడానికి కృషి చేశారని, ప్రస్తుతం జిల్లా కలెక్టరు హెూదాలో ప్రారంభించడం చాలా ఆనందిచదగిన విషయమన్నారు. జిల్లాకు ఎరువుల రేక్ పాయింట్ రావడం వల్ల రైతులకు సమయం కలిసివస్తుందన్నారు. బస్తాకు ధర కూడా తగ్గుతుందని అన్నారు. ఈ



కార్యక్రమంలో ఎల్ఎన్ఎస్ ఇన్ఫ్రా మేనేజింగ్ డైరెక్టరు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వైస్ చైర్మన్ భాస్కరరెడ్డి, కోరమాండల్ లాజిస్టిక్స్ రీజినల్ మేనేజరు శేషకుమార్, కోరమాండల్ డిజిఎం వెంకటేశ్వర్లు, సిబ్బంది, డీలర్లు పాల్గొన్నారు.

25 నుంచి 27 వరకు బల్క్ ఎస్ఎంఎస్ పై నిషేధం

ఈనెల 25 వ తేదీ సాయంత్రం 4.00 గంటల నుండి 27 వ తేదీ సాయంత్రం 4.00 గంటల వరకు రాజకీయ పరమైన బల్క్ ఎస్ఎంఎస్ లపై నిషేధం ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే జెండగే శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరంగల్-ఖమ్మం-నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నిక పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుండి పోటీలో ఉన్న అభ్యర్థులు గాని, రాజకీయ పార్టీలు గానీ ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్‌లు ఇవ్వకూడదని, ఒకవేళ ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపించినట్లయితే చట్ట రీత్యా ఎన్నికల నిబంధనల మేరకు తగు చర్య తీసుకోబనని తెలిపారు. ఈ విషయాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఆయా రాజకీయ పార్టీలు, అలాగే మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు సైతం దృష్టిలో ఉంచుకొని 25 వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు ఎలాంటి బల్క్ ఎస్.ఎం.ఎస్.లు ఇవ్వవద్దని కోరారు.

కుర్రారంలో మాతమ్మ ఉత్సవాలు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం కుర్రారం గ్రామంలో మాతమ్మ పండుగకు ముస్తాబయింది. శనివారం ఉదయం 10 గంటలకు పోచమ్మ బోనాలు శనివారం సాయంత్రం విగ్రహ ఊరేగింపు ఆదివారం ఉదయం మాతమ్మ బోనాలు నాలుగు గంటలకు పటాలు తొక్కించుట మాతమ్మ మేకల గాగు పట్టుట బలిచ్చుట 10 గంటలకు వనభోజనాలు, సోమవారం రోజు ఎల్లం పండుగ, సోమవారం రోజు ఉదయం 10 గంటలకు పుట్టకముట సాయంత్రం 9 గంటలకు పుట్ట బంగారు కు వెళ్ళుట మంగళవారం రోజు పండగ కార్యక్రమాలు చేపట్టి వేషధారతో ఎల్లమ్మ కథ చెప్పడం జరుగుతుందన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించండి

- భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రులు ఎన్ని కలలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి ఓటు వేయాలని కోరుతూ భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఎల్ఐసి ఉద్యోగులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్ ఇబ్రహీం, పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్, మండల అధ్యక్షుడు జనగాం పాండు, డాక్టర్ జడల అమరేందర్, కొలుపుల అమరేందర్, అనబోయిన ఆంజనేయులు, చింతల కిష్టయ్య, రచ్చ శ్రీనివాస్, జడల యషీల్ గౌడ్, అజీమ్, బబ్లూ, తడెం రాజశేఖర్, సుభాష్, పెంట నితీష్, నాగారం సూరజ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ బీఆర్ఎస్ బలపరచిన ఎమ్మెల్సీ,అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని నల్లగొండ వరంగల్, ఖమ్మం, జిల్లా ల పట్టభద్రులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావంతుడు బిట్స్ పిలాని లో గోల్డ్ మెడల్ సాధించిన యువకుడు ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డి అని, ఇటువంటి చదువుకున్న వ్యక్తి చట్ట సభల్లోకి వస్తే.విద్యార్థుల విద్యావంతుల,ప్రభుత్వ ప్రయివేట్,ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాడన్నారు. ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న కళాశాల ల ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేయిస్తాడని ప్రభుత్వం తో కొట్లాడి.నిరుద్యోగులకు ప్రభుత్వ,ఉద్యోగ నోటిఫికేషన్ లు జారీ చేయిస్తాడని అన్నారు. ఈనెల 27వ తేదీన జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 3వ సీరియల్ నెంబర్ పై 1వ ప్రాధాన్యత ఓట్లు వేసి భారీ మెజారిటీ తో రాకేష్ రెడ్డి ని గెలిపించాలని కోరారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి రైతు రుణమాఫీ చేయాలి



నవతెలంగాణ-ఆలేరుటౌను

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాల అందించడంతోపాటు రుణమాఫీ చేయాలని, ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి డిమాండ్ చేశారు. ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం న్యూడెమొక్రసీ కార్యాలయంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు మామిడాల సోమయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతాంగానికి నకిలీ బెడద లేకుండా ,ప్రైవేట్ ఫర్టిలైజర్లు అమ్మే విత్తనాలు కాకుండా ప్రభుత్వమే సబ్సిడీపై ఎరువులు విత్తనాలు పెస్టిసైడ్స్ రైతులకు అందించాలని పేర్కొన్నారు. అధికారంలోకి రాగానే రుణమాఫీ చేస్తానన్న ప్రభుత్వం నేటికీ అమలు చేయకపోవడం సరికాదన్నారు. జూన్ లోపే రైతు రుణమాఫీ చేయాలని కోరారు. పంటలకు సమగ్ర పంట బీమాను కల్పించాలని తెలిపారు.ఈ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 30 ,31 తేదీలలో ఆందోళన కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహి స్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మామిడాల సోమయ్య, కళ్లెపు అడవయ్య ,ఇక్కిరి సహదేవ్, మందడి అమరేందర్ రెడ్డి, కొత్తపేట వీరమల్లు, మారిజోడు సిద్దేశ్వర్, రెడ్డి బాలరాజ్, ఇక్కిరిసిద్దులు పాల్గొన్నారు.

ఐలయ్యకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు శాసనసభ్యులు ,రాష్ట్ర ప్రభుత్వ విప్పు, బీర్ల ఐలయ్యకు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించల ని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ అనీఫ్ మండల కేంద్రంలో శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాధాన్యత గల వైద్య ఆరోగ్యశాఖ కేటాయించాలని కోరారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యేకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. సబ్బండ వర్గాలకు తగిన న్యాయం జరిగేది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అని తెలియజేశారు. గడిచిన వందల రోజులలో ఎమ్మెల్యే పనితీరు అద్భుతం అని కొనియాడారు.

పట్టభద్రుల అభ్యర్థి మల్లన్న గెలిపించండి

నవతెలంగాణ -భువనగిరి అర్బన్

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలిపించాలని మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్ కోరారు. శుక్రవారం పట్టణంలోని జంకానగూడలో పట్టభద్రులను కలిసి తీన్మార్ మల్లన్న గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీజేపీ, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు పట్టభద్రుల ద్రోహులనిన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగ నియామకాలు చేపట్టకున్నా, ఏనాడు ప్రభుత్వాన్ని ప్రశ్నించలేదనిన్నారు. తీన్మార్ మల్లన్న నిరుద్యోగులపై, ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమం కొనసాగించారనిన్నారు. ఈకార్యక్రముంలో ఉడత రమేష్, ఉట్కూరి భరత్ గౌడ్, ఎండి ఇఫ్తాకర్, ఎండి జలీల్, విశేశ్వర్ రావ్, రమేష్ పాల్గొన్నారు.

తెలంగాణ అమెచూర్ రెస్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా మహేష్

నవతెలంగాణ-ఆలేరుటౌను

తెలంగాణ అమెచూర్ రెస్లింగ్ అసోసియేషన్ ఎన్నికల్లో ఆలేరు పట్టణానికి చెందిన పులిపలుపుల మహేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శుక్రవారం ఎన్నికయ్యారు. రెస్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధి గుమరాజా శెట్టి ఎన్నికల అబ్జర్వర్‌గా,రిటర్డ్ జడ్జి ప్రసాదరాజు,ఎన్నికల రిటర్నిగ్ అధికారి సమక్షంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు అహ్మద్ బిన్ హంజ అల్ జబిరి రాష్ట్ర ప్రధానకార్యదర్శి టీ సంజయ్ కుమార్ ,రాష్ట్ర కోశాధికారి ఉమేష్‌ల ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో రెస్లింగ్ పట్ల ఆసక్తి వున్నా క్రీడాకారులకు అసోసియేషన్ ద్వారా శిక్షణ ఇప్పించి జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తూ , క్రీడాకారులను తయారు చేస్తామని పేర్కొన్నారు. ఎన్నికకు సహకరించిన అన్ని జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పై ఫిర్యాదు



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం దామరలో నలగొండ,ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ మునుగోడు నియోజకవర్గం ఓటర్ల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీబిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి శుక్రవారం ఆ పార్టీ విద్యార్థి నాయకులు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జిపై ఫిర్యాదు చేశారు. కేటీఆర్ తో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని తీర్మానం చేస్తూ మునుగోడు నియోజకవర్గంలో విద్యార్థి నాయకులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి స్థానిక ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గతంలో చేసినట్టుగానే,ప్రస్తుతం కూడా తన సొంత క్యాడర్ ను , రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తన సొంత క్యాడర్ అంత కూడా పార్టీకి మోసం చేసి ఇతర పార్టీలో జాయిన్ అవ్వడం జరిగిందని కేటీఆర్ కు వివరించారు. కనీసం ఇప్పుడైనా మునుగోడు నియోజకవర్గం లో క్రియాశీలకంగా కష్టపడే కార్యకర్తలను గుర్తించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రాధాన్యత ఇవ్వలేని ఎడల బిఆర్ఎస్ పార్టీకి తీవ్రమైన నష్టం జరిగే ప్రమాదం పొంచి ఉన్నదని రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మునుగోడు నియోజకవర్గం పై పునరాలోచన చేసి విద్యార్థి నాయకులకు,యువజన సంఘం నాయకులకు కష్టపడే కార్యకర్తలను గుర్తించి తగిన ప్రాధాన్యత ఇచ్చి పార్టీ బలోపేతం చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసినలో మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్వి ప్రధాన కార్యదర్శి ముటుకుల్లోజు రాఘవ నాయకులు బంగారు వెంకటేష్,చాపల రవిశంకర్,మది రెడ్డి సాయి,గంట పురుషోత్తం,ఉదరి రాకేష్, గంగాదేవి గణేష్,ఏనుగుల మచ్చేందర్, శ్యామల చింటూ తదితర విద్యార్థి నాయకులు ఉన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై అదనపు కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ అధికారులు, పిఆర్ ఇంజనీర్లతో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలని, జిల్లాలో 673 ప్రభుత్వ ఎయిడెడ్, కస్తూరిబా, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలకు 51,848 మంది విద్యార్థినీ విద్యార్థులకు స్టిచింగ్ కోసం అన్ని మండల కేంద్రాలకు యూనిఫామ్ క్లాత్ పంపించినట్టు తెలిపారు. 541 స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా యూనిఫామ్ డ్రెస్సులు కుట్టించి విద్యార్థులకు వచ్చే జూన్ 5 లోగా అందించేటట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన మౌళిక సదుపాయాల పనులు త్వరగా పూర్తి చేసి అందించాలని తెలిపారు.

రిటైర్డ్ ఎంపీడీవో దార్ల నరసయ్య మృతి

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండల కేంద్రంలో రిటైర్డ్ ఎంపీడీవోగా విధులు నిర్వహించిన దార్ల నరసయ్య హఠాత్ మరణం చెందారు. అతడికి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వ్యక్తిత్వం, సున్నిత మనస్తత్వం గల నర్సయ్య అకస్మాత్తుగా మరణించడం తీవ్ర దిగ్భ్రాంతిని కలుగజేసిందని టిపిపిఆర్‌పిఏ సంఘం, జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు తెలిపారు. పదవి విరమణ అనంతరం సంఘ కార్యకలాపాలలో పాల్గొనేవాడని తెలియజేశారు. అతనిపార్థివ దేహం పై పూలమాల వేసి అంతిమ నివాళులర్పించారు. వారి సేవలను కొనియాడారు. అతనికి రావలసిన ఆసుపత్రి ఖర్చులు, ఇతర బకాయిలు చెల్లింపజేయుటకు సంఘ ప్రతినిధులు కృషి చేస్తారని అతని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో పోతుగంటి రాజయ్య, గుండు జగన్మోహన్, మీసం యాదగిరి ,కళ్లెం సత్తయ్య, కృష్ణమూర్తి, యాదగిరి జి లక్ష్మీనారాయణ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం



● ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-మద్దిరాల

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి మూడు జిల్లాల పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని ని శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు.ఎంపీ అభ్యర్థి గెలువబోతున్నాడని, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను గెలిపిస్తే తాను ఎమ్మెల్యేగా తన నిధులు, ఎంపీ నిధుల ఎమ్మెల్సీ నిధుల ద్వారా ఈ నియోజక వర్గం అభివృద్ధిలో ముందుకుపోతుందన్నారు.నిరుద్యోగ పట్టభద్రులు ఆలోచించి తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు,తీన్మార్ మల్లన్న స్నేహితుడు తుంగతుర్తి రవి,గ్రామ శాఖ అధ్యక్షుడు నలమాస ఉపేందర్, సేవాదళ్ మండల అధ్యక్షుడు వల్లపు రమేష్, మండల ప్రధాన కార్యదర్శి కసనబోయిన లింగయ్య యాదవ్,కాసనబోయిన లింగమూర్తి, డాక్టర్ శ్రీను,ఉమేష్ పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నకు సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉపఎన్నికలో ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు బంజారా సంఘం, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కమిటీలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాయని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథ్‌నాయక్, బంజారా సంఘం నాయకులు మాన్యానాయక్ తెలిపారు.శుక్రవారం వారు పట్టణంలో విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి మల్లన్న కృషి చేస్తున్నారని తెలిపారు. నల్గొండ, ఖమ్మం జిల్లాల రూరల్ నిరుద్యోగులకు నష్టం కలిగించే జీవో 46 రద్దు చేయాలని ప్రభుత్వంపై డిమాండ్ చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది మల్లన్న మాత్రమేనన్నారు.ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిన జీఓ 317 రద్దు చేయాలని ఆనాటి ప్రభుత్వంపై పోరాటం చేసింది అయనేనన్నారు.ఈ సమావేశంలో నాని, సీతారాంనాయక్, లాలునాయక్, ఉషానాయక్,రామచంద్రానాయక్, కృష్ణానాయక్ పాల్గొన్నారు.

పట్టభద్రుల ప్రతినిధిగా..

గోల్డ్ మెడలిస్ట్ కావాలా.. బ్లాక్ మెయిలర్ కావాలా?

● మాజీ మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-దేవరకొండ



శాసనమండలిలో పట్టభద్రుల తరుపున మాట్లాడేందుకు గోల్డ్ మెడలిస్ట్ కావాలా! బ్లాక్ మెయిలర్ కావాలా? ఆలోచించి ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ పట్టభద్రులకు సూచించారు.శుక్రవారం స్థానిక సాయిశివగార్డెన్‌లో నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉమ్మడి నియోజకవర్గ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు.చట్టసభల్లోకి బ్లాక్ మెయిలర్ వెళ్లకుండా ఆలోచించి ఓటు వేయాలని, ప్రభుత్వాన్ని గల్లా పట్టి ప్రశ్నించే ప్రజాగొంతుక బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు.మోసపోతే గోస పడతామని గతంలో చెప్పామని, పాలిచ్చే అవును వదిలేసి దున్నపోతును తెచ్చుకున్నందుకు ప్రజలు గోస పడుతున్నారన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి మార్పు-మార్పు అంటూ అబద్ధాలు చెప్పి, హత్య రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.హత్యల సంస్కృతి తెలంగాణలో లేదని కాంగ్రెస్ మార్పుతో హత్యలు, కేసులు, వేధించడం మొదలు పెట్టిందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో 6 నెలల్లో 2 రాజకీయ హత్యలు జరిగాయని ఆరోపించారు.కాంగ్రెస్ మార్పు టీఎస్ పోయి టీజీ వచ్చిందన్నారు. వరి పంటకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన అనంతరం సన్న వడ్లకు బోనస్ ఇస్తామనడం మోసం కాదా అని ప్రశ్నించారు.కేసీఆర్ నాట్లు వేసినప్పుడు రైతుబంధు ఇస్తే సీఎం రేవంత్‌రెడ్డి ఓట్లు వేసేటప్పుడు రైతుబంధు ఇస్తున్నాడని ఆరోపించారు. తెలంగాణ ఆడబిడ్డలకు సీఎం రేవంత్ రెడ్డి లక్షన్నర తులాల బంగారం బాకీ పడ్డాడని తెలిపారు. రేవంత్ ట్యాక్సీ ,ఉత్తంకుమార్ టాక్సీ, కోమటిరెడ్డి టాక్సీ, బట్టి టాక్సీ పేరిట వసూలు చేసి ఢిల్లీకి కప్పం కప్పం కడుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ ఓడిపోతే ప్రభుత్వం పడిపోదని, బీఆర్ఎస్ గెలిస్తే ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి గల్ల పట్టుకుని అడిగే సత్తా వస్తుందన్నారు. పార్టీలకు అతీతంగా పట్టభద్రుల ఎన్నికలు జరుగుతాయని, అభ్యర్థులను చూసి ఓటు వేయాలన్నారు. 56 కేసులు, 74 రోజులు జైల్లో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న పట్టబద్దుల ప్రతినిధి అవసరమా అన్నారు. కాంగ్రెస్ మళ్లీ మోసం కొనసాగిస్తుందని మోసపోవద్దని ఇది మొదటి ప్రమాదకరమైన హెచ్చరిక అన్నారు. మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థికి నోటి నుండి మాట రాదని.బీజేపీకి ఓటు వేస్తే వేస్ట్ అవుతుందన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి చీటర్, బ్లాక్ మెయిలర్ బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డి పట్టభద్రుల,ఉద్యోగుల, ప్రజా సమస్యలపై అవగాహన ఉన్నవాడన్నారు.బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ ఇన్‌చార్జి, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్సీ కర్నెప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, ఎంపీపీ మాధవరం సునీత జనార్ధన్‌రావు, నాయకులు వడ్త్యా రమేష్‌నాయక్, నేనావత్ కిషన్‌నాయక్, పీఏసీఎస్ చైర్మెన్లు మాధవరం శ్రీనివాసరావు, పల్లా ప్రవీణ్‌రెడ్డి, టీవీయాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ మన బాధ్యత

● నర్సరీలలో అన్ని రకాల మొక్కలు పెంచాలి
● కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

మొక్కలసంరక్షణ మన బాధ్యతని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు.శుక్రవారం స్థానిక ఖమ్మం క్రాస్‌రోడ్‌లో వాటర్ డే సందర్భంగా ఇరువైపులా నాటిన మొక్కలకు అదనపు కలెక్టర్ ప్రియాంకతో కలిసి నీరు పోసి మాట్లాడారు. చెట్ల వలన వాతావరణం సమతుల్యంగా ఉంటుందని, వర్షాలు ఎక్కువగా పడే అవకాశాలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ ం మొక్కలు నాటాలని వాటి సంరక్షణ కూడా తీసుకోవాలన్నారు. వేసవి దృష్ట్యా మొక్కలు చనిపోకుండా రెండు పూటలా నీరందించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. బీబీగూడెంలో గల పట్టణనర్సరీని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నర్సరీలో అన్ని రకాల మొక్కలు పెంచాలని ఎండలు దృష్ట్యా మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.నర్సరీలో గల మొక్కల వివరాలు తెలుసుకొని మరికొన్ని మొక్కల ప్రతిపాదనలు పంపాలన్నారు.ఇప్పటికే 60 వేల ఫ్రూట్‌బేరింగ్ మొక్కలను తమిళనాడు నుండి



తెప్పించామన్నారు.నర్సరీలలో పనిచేస్తున్న కూలీల చెల్లింపులపై అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలందించడంలో ఆరోగ్యకేంద్రం విఫలం

నవతెలంగాణ-నేరేడుచర్ల



ప్రజలకు వైద్యసేవలు అందించడంలో పెంచికల్‌దిన్న ఆరోగ్య కేంద్రం విఫలమవుతుందని ఎంపీటీసీ ఎల్లబోయిన లింగయ్య ఆరోపించారు.శుక్రవారం నేరేడుచర్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ లక్కుమల్ల జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ లింగయ్య మాట్లాడుతూ పెంచికల్‌దిన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి సమయపాలన పాటించడం లేదని, కిందిస్థాయి సిబ్బందిపై ఏమాత్రం అజమాయిసీ లేదన్నారు.విధులకు సరిగా హాజరుకానందున కొద్దిరోజుల కింద జిల్లా వైద్యాధికారి షోకాజ్ నోటీసు జారీ చేశారని తెలిపారు. క్రింది స్థాయి ఉద్యోగులపై ఆజమాయిషి లోపించిన కారణంగా ప్రభుత్వ నుండి సరఫరా అయిన మందులు ఆర్.ఎం.పి వైద్యులకు అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు వచ్చాయన్నారు.ఈ విషయాలపై జెడ్పీటీసీ నర్సయ్య, వైద్యాధికారి సీతామహాలక్ష్మిని ప్రశ్నించగా అటువంటిది ఏమీ లేదన్నారు.అన్ని ఆరోపణలే అని ఉద్యోగ బాధ్యతలో భాగంగా తాను సబ్ సెంటర్లను సందర్శించినప్పుడు డీఎంహెచ్ఓ ఆస్పత్రిని సందర్శించారని ఈ మేరకు జిల్లా అధికారికి సంజాయిషీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అంతకుముందు నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నాగిని మాట్లాడుతూ నేరేడుచర్ల ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామని, మందులు సైతం అందుబాటులో ఉన్నాయని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు ప్రచారం చేసి సాధారణ డెలివరీలకై సిఫారసు చేయాలని సూచించారు. పలువురు అధికారులు తాము వెంట తెచ్చుకున్న ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున సమావేశంలో ఎటువంటి తీర్మానాలను ఆమోదించలేదు.ఈ సమావేశంలో వైస్ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, ఎంపీడీవో సోమసుందర్‌రెడ్డి, ఎంపీఓ విజయకుమారి, ఎంపీటీసీలు, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.



అన్నపూర్ణ వరి విత్తనాలతో ఆదాయం

● రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేశ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

అన్నపూర్ణ వరి విత్తనాలతో ఆదాయం పెరుగుతుందని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేశ్ చెప్పారు శుక్రవారం స్థానిక వైష్ణవి హోటల్ లో ఎన్‌పీ-7373 ఎన్ఎస్ఎల్ శ్రీ అన్నపూర్ణ కొత్త వరి విత్తనాలపై రైస్‌మిల్లర్లకు అవగాహనాసదస్సు నిర్వహించారు.రైస్‌మిల్లర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నపూర్ణ ప్రస్తుత వరి రకాలతో పోలిస్తే రైతుల ఆదాయాన్ని 20శాతం పెంచుతుందని అంచనా వేయబడిందన్నారు.ఈ రకం రైస్ మిల్లర్లకు క్వింటాల్‌కు అదనంగా 6 కిలోల బియ్యం రికవరీని అందిస్తుందన్నారు. దిగుబడిని గణనీయంగా మెరుగుపరుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గౌరుశ్రీనివాస్, సి.హెచ్.యాదగిరి, శరద్,ఖురానా, చీఫ్ స్ట్రాటజిక్ ఆఫీసర్ సందీప్‌కుమార్, నేషనల్ సేల్స్ మేనేజర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సరైన నాయకునికి ప్రాధాన్యత ఇవ్వండి

నవతెలంగాణ-తిరుమలగిరి

నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు ఆలోచించి తమ పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి ఓటేసి గెలిపించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య కోరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశమంతా మోడీ వైపే చూస్తుందని, కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుక బీజేపీకే ఉందన్నారు.పట్టభద్రులు చైతన్యవంతులని, ఎవరికి ఓటు వేయాలో తప్పకుండా ఆలోచించి మొదటి ప్రాధాన్యత



ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కంటే ముందు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి సరిగా అమలు చేయడం లేదని అన్నారు. నిరుద్యోగులను పట్టభద్రులను ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయడంలో ముందుందన్నారు.గత ప్రభుత్వం పోకడలే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పోతుందన్నారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని ప్రజలు వారిని నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. రుణమాఫీ చేయలేదని ఎకరానికి రూ.15,000 ఇవ్వలేదని, కౌలు రైతులకు రూ.15,000 పడలేదన్నారు.అన్నారు. కాంగ్రెస్, ,బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఒకప్పుడు బీజేపీ నాయకులేనని, ప్రజలు గుర్తుంచుకోవాలని సూచించారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠినచర్యలు తీసుకుంటాం

నవతెలంగాణ-పెద్దవూర

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయశాఖ అధికారి సందీప్ హెచ్చరించారు. శుక్రవారం మండలం లోని గర్నెకుంట గ్రామంలో రైతులకు నఖిలీ విత్తనాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, సాగు విధానం పై అవగాహన కల్పించి మాట్లాడారు. మండలంలోని రైతులు గుర్తింపు పొందిన విత్తన దుకాణాల్లో మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని తెలుపారు.అదే విధంగా ఏ ప్రాంతంలోనైనా కచ్చితమైన కంపెనీ పేరు, బిల్లులు లేకుండా విడిగా విత్తనాలు విక్రయిస్తే వెంటనే మండల వ్యవసాయ అధికారి కార్యక్రమంలో సమాచారం ఇవ్వాలని తెలిపారు. పత్తి విత్తనాలు అధిక ధరకు విక్రయిస్తే లైసెన్స్‌లు రద్దు చేస్తామన్నారు.విత్తన డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలని తెలిపారు. రైతులు కూడా విత్తనాల కొనుగోలు సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించి దుకాణాదారు నుంచి రశీదు తీసుకోవాలన్నారు. లైసెన్సు ఉన్న డీలర్స్ దగ్గర మాత్రమే ప్రత్తి విత్తనాలు కొనాలని, మంచి నాణ్యతా ప్రమాణాలు ఉన్న పాకెట్లలో ఉన్న ప్రత్తి విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలని తెలిపారు.లూసు విత్తనాలు కొనుగోలు చేయవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మహేశ్వరీ, ఆంజనేయులు, రైతులు ఉన్నారు.



కొండమల్లేపల్లిలో..

కొండమల్లేపల్లి : నకిలీ పత్తి విత్తనాలు అమ్మినా, అధిక రేట్లకు విక్రయించినా చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని మండల వ్యవసాయ అధికారి వెంకన్న అన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలోని వివిధ విత్తన ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సాగు సమయంలో విత్తన ఎరువుల షాప్ నిర్వాహకులు ప్రభుత్వం గుర్తింపు పొందిన ప్రభుత్వ లేబుల్ కలిగిన, నాణ్యత కలిగిన కంపెనీల పత్తి విత్తనాలను మాత్రమే విక్రయించాలన్నారు.రైతులు కూడా లైసెన్స్ కలిగిన డీలర్స్ షాపుల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన గింజలకు రశీదును తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.ఒక్కో ప్యాకెట్ ధర 864 రూపాయలు మాత్రమేనని, గ్రామాల్లో ఎవరైనా తక్కువ రేట్లకు పత్తి విత్తనాలను విక్రయించినట్టయితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటువేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలో మేధావులు విద్యావంతులు పట్టభద్రులు ఆలోచించి బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటేసి గెలిపించాలని మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక జిల్లా కోర్టుల ఆవరణలో బార్ అసోసియేషన్‌లో న్యాయవాదులను ఎమ్మెల్సీ ఓటు అభ్యర్థించిన అనంతరం ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి గత ప్రభుత్వ పథకాలను కూడా కొనసాగించడం లేదని ధ్వజమెత్తారు.తొమ్మిదేండ్ల పాలనలో ప్రతి ఒక్క రోజు ప్రతి ఒక్కర్ని ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు.రాష్ట్రంలో ఐదునెలల్లోనే అధికారంలో ఉన్న కాంగ్రెస్ విద్యుత్ నిర్వహణను ఆగం చేసిందని ఆరోపించారు.డుప్లికేట్ మందులు మార్కెట్‌లోకి వస్తున్న ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు.రాష్ట్రంలో 1000 గురుకులాలను ఏర్పాటు చేసి ఆదర్శవంతంగా నిర్వహించామని చెప్పారు. నిరుద్యోగభృతి హామీ ఇవ్వలేదని దాటవేస్తున్నారని రైతు పండించిన పంటకు బోనస్ కూడా ఇవ్వడం లేదని విమర్శించారు.బీజేపీ అభ్యర్థి పోటీ చేస్తున్నాడని పోలింగ్‌రోజు కనపడి తర్వాత కనిపించకుండా పోతాడన్నారు. ఆయన మాట్లాడినట్టు నేనెప్పుడూ చూడలేదని ఆయన పట్టభద్రుల పక్షాన ఎలా ప్రశ్నిస్తాడని పేర్కొన్నారు.ఓటు వేస్తున్నామంటే మన గొంతుకను అభ్యర్థికి ఇస్తున్నట్లేనని ప్రశ్నించేగొంతుక ప్రశంసించే గొంతుకగా మారిందని అందుకే ప్రశ్నించే గొంతుక ఏనుగుల రాకేష్డ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.



కుర్రారంలో మాతమ్మ పండుగకు ముస్తాబు

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట, మండలం కుర్రారం గ్రామంలో మాతమ్మ పండుగకు ముస్తాబయింది. శనివారం ఉదయం 10 గంటలకు పోచమ్మ బోనాలు శనివారం సాయంత్రం విగ్రహ ఊరేగింపు ఆదివారం ఉదయం మాతమ్మ బోనాలు నాలుగు గంటలకు పటాలు తొక్కించుట మాతమ్మ మేకల గాగు పట్టుట బలిచ్చుట 10 గంటలకు వనభోజనాలు, సోమవారం రోజు ఎల్లం పండుగ, సోమవారం రోజు ఉదయం 10 గంటలకు పుట్టకముట సాయంత్రం 9 గంటలకు పుట్ట బంగారు కు వెళ్ళుట మంగళవారం రోజు పండగ కార్యక్రమాలు చేపట్టి వేషధారతో ఎల్లమ్మ కథ చెప్పడం జరుగుతుందన్నారు.

రాకేష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాజేష్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని భువనగిరి వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ మన్నె శ్రీధర్ అన్నారు. శుక్రవారం మండలంలోని మర్యాల గ్రామంలో ప్రచారం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ... రాకేష్‌రెడ్డి నిరుద్యోగుల కోసం జాబ్ మెయిల్ తో పాటు, నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. పట్టుబద్రులు, నిరుద్యోగుల కోసం పోరాడే వ్యక్తిగతం ఉన్న వ్యక్తి అన్నారు. ప్రజలను మోసం చేస్తూ బెదిరిస్తున్న బ్లాక్ మేయర్ కావాలా.. యువత కోసం వారి ఉద్యోగుల కోసం ప్రశ్నించడానికి గోల్డ్ మెడలిస్ట్ రాకేష్ రెడ్డి కావాలా విద్యావంతులు ఆలోచించి ఓటు వేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిల్లిగుండ్ల తండా ఉపసర్పంచ్ ధీరావత్ బాల్ సింగ్ నాయక్, యూత్ అధ్యక్షులు సంఘీ పరశురాం, సోషల్ మీడియా కన్వీనర్ కోంద్ర సాయికుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు.

27 న ప్రత్యేక క్యాజువల్ లీవ్

● ప్రయివేట్ యాజమాన్యాలు వెసులుబాటు కల్పించాలి
● జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన
● ఉదయం 8 గంనుండి సాయంత్రం 4 వరకు ఉపఎన్నిక పోలింగ్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వరంగల్,ఖమ్మం, నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నిక నియోజకవర్గంలో ఓటు హక్కు ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ నెల 27 న శాసనమండలి ఉపఎన్నికకు జరిగే పోలింగ్ లో ఓటు హక్కు వినియోగించుకునేందుకుగాను స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్,ఖమ్మం, నల్గొండ శాసనమండలి పట్టబద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి చందన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే నియోజకవర్గ పరిధిలో ఓటరు గా ఉండి ప్రైవేటు యాజమాన్యాలు, వాణిజ్య సంస్థలు పారిశ్రామిక సంస్థలలో పనిచేసే ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు గాను యాజమాన్యాలు ఆరోజు వారి ఉద్యోగులకు విధులకు ఆలస్యంగా వచ్చేందుకు అనుమతి ఇవ్వటం కానీ, లేదా వారు పని చేసే షిఫ్ట్ లను సవరించడం లేదా పనివేళల్లో వెసులుబాటు కల్పించడం ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించాలని ఆదేశించినట్లు ఆమె తెలిపారు. వరంగల్,ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నిక ఈ నెల 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు.

బాల్యమిత్రునికి ఆర్థికసాయం చేసిన చిన్ననాటి మిత్రులు

నవతెలంగాన-చిట్యాలటౌన్



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన జన్నపాల మహేష్ కారు ప్రమాదానికి గురై హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన స్నేహితుని ఆర్థిక పరిస్థితి తెలుసుకొని, అతనితోపాటు చదువుకున్న 2006-2007 పదవ తరగతి మిత్రులు అందరూ కలిసి 23 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ఉయ్యాల నరేష్ ,ఉయ్యాల లింగ స్వామి , జిట్టగోని వెంకటేష్ , రొయ్య నరేందర్, అంతటి నరేష్, వడ్డేపల్లి నాగరాజు, పాలకురి శ్రీహరి తరిధరులు పాల్గొన్నారు.

గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ప్రచారం

నవతెలంగాణ-చండూర్

బీజేపీ నల్గొండ, వరంగల్లు, ఖమ్మం పట్టభద్రుల నియోజక అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ చండూర్ మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి మున్సిపాలిటీ ఆఫీస్, రిజిస్ట్రేషన్ ఆఫీస్,అన్ని బ్యాంకు లు, ఎస్‌టిఓ, ఎంఆర్ఓ, ఆర్‌డిఓ, ఎండిఓ, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ప్రచారం ప్రచార నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మునుగోడు అసెంబ్లీ కన్వినర్ దూడల బిక్షం , జిల్లా ఉపాధ్యక్షులు సోమా నర్సింహా , ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం , పట్టణ, మండల అధ్యక్షులు పందుల సత్యం గౌడ్, ముదిగొండ ఆంజనేయులు, అసెంబ్లీ ప్రబారి వనం మదన మోహన్,రవిరాలా శ్రీను, తడకమళ్ల శ్రీధర్, భూతరాజు శ్రీహరి, పిన్నింటి నరేందర్ రెడ్డి, సోమా శంకర్, మాదగోని స్వామి, కటకం చిన్న, మంచుకొండ సాగర్, చిలువేరు దుర్గయ్య, కర్నాటి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

ఏపూరు ప్రభుత్వ పాఠశాలలో వంట సామగ్రి చోరీ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని ఏపూరు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం రాత్రి వంట సామాగ్రి చోరీకి గురైన సంఘటన చోటు చేసుకుంది. పాఠశాల గ్రామానికి దూరంగా ఉండడంతో పాటు ప్రహరీ గోడ లేకపోవడం, పాఠశాలకు నైట్ వాచ్ మెన్ కూడా లేకపోవడంతో అదునుగా భావించిన దొంగలు పాఠశాల గేటు ఉన్న తాలాన్ని పగలగొట్టి లోపలికి ప్రవేశించి వంట సామగ్రిని ఉంచే రూము తాళాలు పగలగొట్టి అందులో ఉన్న సుమారు 50 వేల రూపాయలు విలువగల సామాగ్రిని దొంగలు దొంగిలించారు. శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింత సుధాకర్ రెడ్డి పుస్తకాలను భద్రపరిచేందుకు వచ్చి చూసేసరికి గేటు తాళాలు పగలగొట్టి ఉండడంతో లోపలికి వెళ్లి చూడగా వంట సామగ్రి కనిపించ లేదు దాంతో గ్రామపంచాయతీ కార్యదర్శి సమాచారం ఇవ్వడంతో కార్యదర్శి వచ్చి చూసి వంట సామాగ్రి లేదని నిర్ధారించుకుని చిట్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

రేపు బండి సంజయ్ రాక

నవతెలంగాణ-చిట్యాలటౌన్

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ నల్లగొండ జిల్లా పర్యటన ను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్ పిలుపునిచ్చారు. వరంగల్ ,ఖమ్మం ,నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గానికి ఈనెల 27న జరగనున్న ఉప ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మద్ధతుగా ఎన్నికల ప్రచారంలో బండి సంజయ్ పాల్గొంటారని బిజెపి పార్టీ కార్యకర్తలు,పట్టభద్రులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఖమ్మం బార్ అసోసియేషన్‌లో ప్రచారం చేసిన పూస

నవతెలంగాణ-భువనగిరి

27న జరిగే నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ మొదటి ప్రాధాన్యత ఓటు సీరియల్ నెంబర్10 పై వేసి గెలిపించాలని శుక్రవారం ఖమ్మం బార్ అసోసియేషన్ లో గ్రాడ్యుయేట్స్ ను ఎమ్మెల్సీ అభ్యర్థి పూస శ్రీనివాస్ శుక్రవారం అభ్యర్థించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణానికి చెందిన వ్యక్తిని తెలిపారు తెలంగాణ రాష్ట్ర సాధనలో జేసీ చైర్మన్ గా ఉండి అనేక ఉద్యమాలు నిర్వహించాలని తెలిపారు అనేక నిర్బంధాలు అక్రమ కేసులు పెట్టిన భయపడకుండా ముందుకు సాగిన వ్యక్తిని తెలిపారు పట్టభద్రులు ఆలోచన చేసి మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరారు. నేను గెలిస్తే నిరుద్యోగ గొంతుకనై అసెంబ్లీలో నిరుద్యోగుల పక్షాన వాని వినిపిస్తానన్నారు. భువనగిరి ప్రాంతంతో పాటు ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ జిల్లాల అభివృద్ధికై తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

బహుజన రాజ్యాధికారం కోసం పోరాడుదాం

నవతెలంగాణ-మిర్యాలగూడ

దేశంలో నెలకొన్న మతోన్మాద,కుల అసమానతలను, ఆర్థిక అసమానతలను రూపు మారాలంటే ఎర్రజెండా, నీల్‌జెండాల నాయకత్వంలో మార్క్సిజం-అంబేద్కర్ ఆలోచనా విధానంతో ప్రజా ఉద్యమాలు నిర్మాణం చేయటం ద్వారా బహుజన రాజ్యాధికారం సాధించాలని ఎంసీపీఐయూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు.శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని మాసూమ్‌నగర్ (యాద్గిగిరి పల్లె) ఎస్ఎస్‌డీ గార్డెన్‌లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న జెండాను ఆవిష్కరించారు.క్లాస్‌లకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుల్ గోనె కుమారస్వామి ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, వనం సుధాకర్, నజీర్, మంద రవి, నల్గొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదక్క, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన చంద్రయ్య మైనంశెట్టి రమేష్, మైత్రి రాజశేఖర్, గడ్డం నాగార్జున, మాలోతు జబ్బార్‌నాయక్, బాపురావు, పోతుగంటి కాశీ, అంగడి పుష్ప, మాస్‌సావిత్రి పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమైంది

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్ అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దూదిపాల శ్రీధర్‌రెడ్డి నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు.రాష్ట్రంలో 45శాతం మంది నిరుద్యోగులు ఉన్నారని, నిరుద్యోగులందరికీ న్యాయం జరగాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటువేయాలన్నారు.మల్లన్నకు 80శాతం ఓట్లు పక్కా పడతాయన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దూదిపాల శ్రీధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్‌రెడ్డి, పసునూరి యుగంధర్‌రెడ్డి, కైసర్‌ఖాన్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, మంగ్యా నాయక్, ఎలిమినేటి సాయి, తోటపల్లి కిరణ్, కొడిదాల వెంకటయ్య పాల్గొన్నారు.

బహదూర్ పేట మాజీ సర్పంచ్‌కి పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌను



ఆలేరు పురపాలక సంఘం బహుదూరుపేటకు చెందిన మాజీ సర్పంచ్, జంపాల దశరథ బార్య జంపాల సుజాత ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, టిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రా రెడ్డి శుక్రవారం ఆయన నివాసం వద్ద పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జూలుకుంట్ల రాంగోపాల్‌రెడ్డి, స్థానికులు జంపాల శ్రీనివాస్, మహేందర్, స్వామి, వస్పరి బాల్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-త్రిపురారం



మండల పరిధిలోని. బొర్రాయపాలెంలో కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర బ్రహ్మోత్సవాలు ఐదవ రోజుకు చేరుకున్నాయి. గురువారం స్వామి వారి కళ్యాణం వైభవోపేతంగా జరిగింది. నాల్గవ రోజు శుక్ర వారం ఫణి కుమార్ ఆచార్యుల అర్చక బృందం ఆధ్వర్యంలో నవగ్రహ దోషములు తొలుగుట సర్వత్ర విజయం సిద్ధించుట కుశ్రీ సుదర్శన నార సింహ ఇష్టి యజ్ఞం కన్నుల పండుగ కొనసాగింది ఈ యజ్ఞంలో మాజీ సీఎల్పీ నాయకులు జానా రెడ్డి పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాస్ రెడ్డి దంపతులు. దేవాలయ కమిటీ చైర్మన్ బిట్టు రవి పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

నవతెలంగాణ-పెద్దవూర



పెద్దవూర మండలం, తుంగతుర్తి గ్రామానికి చెందిన ఇరిగి గోవర్ధన-రజితల కుమారుడు, కుమార్తెల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమం మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో కన్నుల పండుగల జరిగింది. ఈ కార్యక్రమానికి శుక్రవారం నాగార్జున సాగర్ మాజీ ఎంఎల్ ఏ నోముల భగత్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండలం యూత్ అధ్యక్షులు మెండే సైదులు యాదవ్, జానపాటి గంగాధర్, నడ్డి నరేష్, గార్లపాటి హేమత్,ఇస్రం నరేష్, పరంగి రవి, ఒంగూరు ఈదయ్య, ఇస్రం వెంకటకృష్ణ, ఒంగూరి విజేందర్, జానపాటి ముత్యాలు, కొండల్, చింటూ, గార్లపాటి దినేష్,నానీ, ఈదయ్య, నాగార్జున, రేవంత్ త దితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వారంలోగా పూర్తి చేయాలి

- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ అనితారామచంద్రన్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



వారంలోగా ధాన్యం కొనుగోళ్ల పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ శాఖ కమిషనర్ అనితారామచంద్రన్ అన్నారు. చౌటుప్పల్ మండలం దేవలమ్మనాగారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ హనుమంతు కే జండాగే తో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మూడు రోజుల్లో ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేసి కేంద్రాన్ని మూసివేయాలని,అలాగే జిల్లాలో అధికారులు క్షేత్రస్థాయి పర్యవేక్షణతో ధాన్యం తూకాలను వేగంగా పూర్తి చేయాలని,ఎలాంటి సమస్యలు లేకుండా ఒక వారంలోగా కొనుగోళ్ల పూర్తి కావాలని ఆదేశించారు.అనంతరం నర్సరీని సందర్శించి మొక్కల పెరుగుదలను పరిశీలించారు. తదుపరి సీజన్ కోసం మొక్కలు నాటేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. తదుపరి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన తాగు నీటి పనులు, టాయ్లెట్స్ పనులు పరిశీలించి జూన్ 2 వరకు పెయింటింగ్ తో సహా అన్ని పనులు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు.అనంతరం చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు గ్రామంలో చౌటుప్పల్ మండల మహిళా సమాఖ్య అధ్వర్యంలో నడుస్తున్న మహిళా కుట్టు కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు అందించే డ్రెస్సుల కుట్టు పనులను ఆమె పరిశీలించి స్కూళు తిరిగి ప్రారంభమయ్యేలోగా డ్రెస్సులు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో వెంట జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ. కృష్ణన్ సీవిల్ సప్లయ్ డిఎమ్ గోపీకృష్ణ డి.ఎస్.ఓ.శ్రీనివాసరెడ్డి ఇన్‌చార్జ్ జిల్లా సహకార అధికారి ప్రవీణ్ కుమార్ ఎంపీడీఓ సందీప్ కుమార్ తహసిల్దార్ హరికృష్ణ, డీఎల్‌పీఓ ప్రతాప్ నాయక్ తదితరులు ఉన్నారు.

ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ చర్యలు

- సమస్యాత్మక కేంద్రాల్లో గట్టి నిఘా
- అన్నికేంద్రాల్లోనూ వెబ్‌కాస్టింగ్
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



జిల్లాలో శాసన మండలి పట్టభద్రుల ఉపఎన్నిక సజావుగా నిర్వహించేందుకు పటిష్టచర్యలు చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్‌లో శాసన మండలి పట్టభద్రుల ఉపఎన్నిక సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఎస్పీ రాహుల్‌హెగ్డేతో కలిసి మాట్లాడారు.జిల్లాలో 71 పోలింగ్‌కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.మహిళా ఓటర్లు 34176 మంది, పురుష ఓటర్లు 17321 మంది మొత్తం 51497 మంది ఉన్నారని తెలిపారు. అదేవిధంగా 16 రూట్లలో 71 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.అలాగే 16 సెక్టార్ అధికారులను నియమించడం జరిగిందన్నారు.జిల్లాలోని 71 పోలింగ్‌కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ చేపడుతున్నట్లు అలాగే 19 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో బయట కూడా వెబ్‌కాస్టింగ్ పెడ్తామన్నారు.22 పోలింగ్ కేంద్రాల్లో 800 మంది ఓటర్లు ఉండగా అట్టి చోట రెండు జంబో బాక్సులు ఏర్పాటు చేస్తున్నామని మిగతా చోట జంబో, బిగ్ సైజ్‌బాక్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.26న పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది చేరుకుంటారని 27న ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4 .00 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు.పోలింగ్ రోజున పోలింగ్ ఏజెంట్లను కేంద్రాలకు ముందుగా పంపాలని సూచించారు.అన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించామని అలాగే. నేటి సాయంత్రం 4.00 ల నుండి 27 సాయంత్రం 4.00 వరకు జిల్లాలో మద్యం షాపులు పూర్తిగా బంద్ చేయాలని, సభలు, సమావేశాలు, ప్రచారాలు నిలిపివేయాలని తెలిపారు.ఎన్నికల రోజున జిల్లా అంతటా 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.పోలింగ్ అనంతరం కలెక్టరేట్ రిషప్షన్ సెంటర్లలో అందచేయడం తదుపరి కౌంటింగ్ నిమిత్తం నల్గొండ దుప్పలాపల్లిఎఫ్‌సీఐలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌కు తరలిస్తామన్నారు. కి ఎస్పీ రాహుల్‌హెగ్డే మాట్లాడుతూ 19 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో గట్టి నిఘా పెంచామని అలాగే 16 రూట్లలో గట్టి భద్రత ఏర్పాటు చేశామని ప్రతి మండలంలో సబ్ ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణ ఉంటుందని ఎక్కడకూడా సంఘటనలు జరుగకుండా పక్కా ప్రణాళికతో ముందస్తు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు.అంతకుముందు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వివరాలను తెలుసుకున్నారు.ఎన్నికల విధులు నిర్వహించే 242 మంది ఉద్యోగులు తమ ఓటుహక్కు సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్.ప్రియాంక, బీఎస్.లత, అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, కాంగ్రెస్ నుండి టి. కరుణాకర్‌రెడి, బీజేపీ నుండి అబిడ్, బీఆర్‌ఎస్‌నుండి సత్యనారాయణ,సీపీఐ(ఎం) నుండి కోటగోపి, బీఎస్పీ నుండి స్టాలిన్, వైసీపీ నుండి డి.రమేశ్ పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న గెలుపులో యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలి

- యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తకాపు శివసేనారెడ్డి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపులో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని స్పోర్ట్స్ అథారిటీ రాష్ట్ర చైర్మన్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తకాపు శివసేనారెడ్డి అన్నారు. తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరుతూ శుక్రవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్ అధ్యక్షతన యువజన కాంగ్రెస్ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి యూత్ కాంగ్రెస్ కార్యకర్త మల్లన్న గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువజన కాంగ్రెస్ లో కష్టపడి పనిచేసిన వారికి నామినేటెడ్ పోస్టులు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల లో కష్టపడి పని చేసే కార్యకర్తల జాబితా తన వద్ద ఉందని పేర్కొన్నారు. త్వరలోనే యువజన కాంగ్రెస్ ను మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రక్షాళన చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. యువజన జిల్లా అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ లో కష్టపడి పనిచేసిన వారికి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ సింగ్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టా రాకేష్, ఎండి గౌస్, జిల్లా ఉపాధ్యక్షుడు జయంత్ రెడ్డి, నల్గొండ నియోజకవర్గ అధ్యక్షుడు జహంగీర్ బాబా, సాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడు ఆజర్, దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షుడు హరికృష్ణ, నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, నల్గొండ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు, మండల అధ్యక్షుడు కోప్పు నవీన్ గౌడ్, కనగల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కుసుకుంట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

సోనియాగాంధీని ఏ హోదాలో తెలంగాణకు పిలుస్తారు

- ఎమ్మెల్యే శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



జూన్ 2న సోనియాగాంధీని ఏ హోదాలో రాష్ట్రానికి పిలుస్తారని సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు .తెలంగాణ రాష్ట్రం మళ్ళీ పరాయిపాలనలోకి వెళ్ళిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రంలో సగం పాలన ఢిల్లీ నుంచి చేయాల్సి వచ్చిందని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో ఏ పని చేయాలన్న ఢిల్లీలో అనుమతి తీసుకుని రాష్ట్ర హక్కులు, నదిజలాలను హరిస్తున్నారని ధ్వజమెత్తారు.గోదావరిని కావేరికి తరలింపు తో మరో ఉద్యమం తప్పదనిపిస్తుందన్నారు. పదేండ్లుగా ఎంతో బాగాపాలన చేశామని 2014 జూన్ రెండు నుంచి 2023 డిసెంబర్ వరకు తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ వాళ్లు పరిపాలించుకున్నారని పేర్కొన్నారు.మళ్లీ దురదృష్టవశాత్తు పరాయిపాలన వచ్చి ఢిల్లీపై ఆధార పడాల్సిన దురదృష్టం వచ్చిందని విమర్శించారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిందని, బోనస్ ఇవ్వమంటే ఇస్తలేరని మండిపడ్డారు.గత పథకాలు లేకపోతే ఉన్నవి కేసీఆర్ ఇచ్చినవి అమలు చేయాలనే పరిస్థితికి ప్రజలను తీసుకొచ్చారని పేర్కొన్నారు.కేసీఆర్ తొమ్మిదేండ్లుగా అద్భుతమైన విద్యుత్తును అందించారని, దాన్ని కొనసాగించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. సెల్‌ఫోన్ లైట్లతో ఆస్పత్రుల్లో ఆపరేషన్లు చేస్తున్నారని, పత్రికల్లో వచ్చాయని అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. కాంగ్రెస్ బలహీనపడుతుందని ఇవాళ మాట్లాడిన మంత్రులే రేపు ఏమి మాట్లాడుతున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొందని విమర్శించారు.




సహకార బ్యాంకు సేవలపై అవగాహన

నవతెలంగాణ- చిట్యాల టౌన్

చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో ఎవరికైనా బ్యాంకు ఖాతా లేనివారికి బ్యాంకు ఖాతా తీసుకునేందుకు ఆధార్ కార్డు, పాన్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు తెచ్చుకుంటే ఖాతా ఓపెన్ చేయడం జరుగుతుందని సహకార సంఘం ప్రైవేట్ లిమిటెడ్ చిట్యాల మేనేజర్ కర్నాటి అశోక్ తెలిపారు.శుక్రవారం గ్రామరైతులకు అవగాహన కల్పించారు. బ్యాంకు ద్వారా గోల్డ్ లోన్ పది నిమిషాలలో ఇవ్వనున్నట్టు తెలిపారు. ఒక తులం బంగారం తాకట్టుపై రూ.50 వేల ఇస్తామని. ఒక మెంబర్ కు గోల్డ్ పై 20 లక్షల వరకు లోన్ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఖాతాదారులకు లాకర్ కేవలం మూడు సంవత్సరాల రెంటు చెల్లించిన ఎడల లాకరు డిపాజిట్ లేకుండా లాకర్ సౌకర్యం ఇవ్వనున్నట్టు తెలిపారు. భూమి తాకట్టుపై, పై చదువులు చదువుట కోసం, కోళ్ల పెంపకం, డైరీ ఫార్మ్స్, గొర్ల , ట్రాక్టర్ లోనూ అప్ స్టేట్స్ , తోటల పెంపకం, పట్టుపురుగుల పెంపకమునకు ఇంటిపై కూడా లోన్ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రవిచంద్ర, మల్లికార్జున రెడ్డి సహకార బ్యాంక్ అసిస్టెంట్ శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచి మర్రి జలంధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ముద్దసాని రమణారెడ్డి, గ్రామ పెద్దలు పొట్ల పెల్లి స్వామి గౌడ్, గంటల పుల్లారెడ్డి, పొట్లపల్లి సత్తయ్య మైల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నాకంటి పాప సాంగ్స్ ప్రోమో రిలీజ్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



విక్టరీ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ అధ్వర్యంలో నా కంటిపాప (అమ్మ)సాంగ్ ప్రోమోను మంత్రి కోమటిరెడ్డి నివాసంలో పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, 4వ వార్డ్ కౌన్సిలర్ ఆనంద్ చేతుల మీదుగా శుక్రవారం రిలీజ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టిలో ప్రతి ఒక్కరికి అమ్మ ప్రేమ ఎంతో స్వచ్ఛమైనదని అన్నారు. అమ్మ ప్రతి ఒక్కరికి ఎంతో ఇష్టమని పేర్కొన్నారు..కేశరాజు పల్లికి చెందిన ఊట్కూరి శ్రవణ్ కుమార్ మొదటిసారిగా అమ్మపై సాంగ్ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, సాంగ్ డైరెక్టర్ ఊట్కూరి శ్రవణ్ కుమార్, కో డైరెక్టర్ బేన్రాజ్, కాంగ్రెస్ నాయకులు జూలకంటి సైదిరెడ్డి, పోలె జయ కుమార్, పెరిక అంజయ్య, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రఘురామ్ మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మాజీ ఉపసర్పంచ్ సోదరుడు బ్రహ్మదేవర రఘురాం అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ వేర్వేరుగా మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

బీఆర్ఎస్ ,బీజేపీ అసత్య ఆరోపణలు ఖండిస్తున్నాం

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ - భువనగిరి

టిఆర్ఎస్ బిజెపిలో కాంగ్రెస్ ప్రభుత్వం పై చేస్తున్న అసత్య ఆరోపణలను భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఖండించారు శుక్రవారం ఆయన వీడియో సందేశాన్ని విడుదల చేశారు. కేటీఆర్, హరీష్ రావు బిజెపి మహేశ్వర్ రెడ్డి ఈ ఉద్దేశించి కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రమైన వాక్యాలు చేశారు. ఢిల్లీలో లాబీయింగ్ చేసి బిజెపి వాళ్లను మేనేజ్ చేసుకుని ప్రతిపక్ష నాయకులు హోదా తెచ్చుకున్న ఘనత మహేశ్వర్ రెడ్డి దని ఎద్దేవా చేశారు. ఆయన కంటే సీనియర్ ఎమ్మెల్యే రాజాసింగ్ లాంటి వాళ్లు ఉండ ఈయనకు ప్రతిపక్ష నాయకుడు హోదా ఇచ్చారంటే లాబీయింగ్ అర్థమవుతుందని విమర్శించారు. పన్నుల గురించి బాగా అనుభవం ఉన్న వ్యక్తిగా మహేశ్వర్ రెడ్డి కనిపిస్తున్నాడని విమర్శించారు. బీజేపీలోని కేంద్ర నాయకులను ఆకర్షించడానికి ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేస్తున్నారని ఇది సరికాదని హితువు పలికారు. బీఆర్ఎస్ ,బీజేపీ నాయకులు మాట్లాడిన విషయాలను ప్రూఫ్ చేయవలసిన అవసరం ఉంటుందన్నారు. అసత్య ఆరోపణలు అడ్డదిడ్డంగా మాట్లాడడం ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. మీ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. అధికారం పోవడంతో గంధోరగోళానికి గురై హరీష్ రావు కాంగ్రెస్ పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడని ఆవేదన వ్యక్తపరిచారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ ,బీజేపీపై విసుగుతో ఉన్నారని తెలిపారు.

గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించండి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



పట్టభద్రుల బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని బిజెపి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ రామారావు అన్నారు. శుక్రవారం భువనగిరి బార్ కౌన్సిల్లో ప్రచార నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సమాజ సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన అభ్యర్థి అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ విజయ భాస్కర్ రెడ్డి, బార్ కౌన్సిల్ అధ్యక్షులు హరినాథ్, బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్ గౌడ్, డిస్టిక్ కౌన్సిల్ ప్రజెంట్ ఎస్ .రవికుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని నకిరేకల్ నియోజకవర్గ పట్టభద్రుల ఎన్నికల ఇన్‌చార్జి , బీజేపీ నాయకులు అందే బాబయ్య కోరారు. ఖమ్మం ,వరంగల్ ,నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా చిట్యాల పట్టణ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి ఒకటవ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రబారి కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మైళా నరసింహ, చిట్యాల పట్టణ అధ్యక్షుడు కూరెళ్ళ శ్రీను, ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, ఈడుదల మల్లేష్, పాల రవి వర్మ పల్లె వెంకన్న గౌడ్,బూత్ అధ్యక్షులు కుక్కల నాగరాజు,సాగర్ల మహేష్,రాహుల్, నూకేశ్ పాల్గొన్నారు.

కల్తీ విత్తనాలపై రైతులకు అవగాహన

నవతెలంగాణ- శాలిగౌరారం



వానాకాలం సాగు ప్రారంభమవుతున్నందున రైతులకు విత్తన కొనుగోలు సమయంలో తీసుకోవలసిన జాగ్రత్త గురించి శుక్రవారం మండలంలో రైతులకు మండల వ్యవసాయాధికారులు సౌమ్య ,శృతి అవగాహన కల్పించారు. లూజు సీడ్ అమ్మితే కొనుగోలు చేయొద్దన్నారు. ఎవరైనా అమ్మితితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు విత్తనాల కొనుగోలు చేసిన దుకాణం నుంచి రాసీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు.గడ్డి మందులు ఉన్నాయని ఎవరైనా మీకు చెప్పిన లేదా విక్రయించిన వెంటనే మాకు సమాచారం ఇవ్వాలన్నారు.

ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శ


నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని చిన్న తుమ్మలగూడెం గ్రామానికి చెందిన కొణతం నర్సిరెడ్డి మృతిచెందగా శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట ఆ గ్రామ మాజీ సర్పంచ్ దాసరి రాజు ,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలలో.. అగ్ర నేతల పోటా పోటీ ప్రచారం

- హీటెక్కుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక సమరం

నవతెలంగాణ-తిరుమలగిరి



తెలంగాణ రాష్ట్రంలో ఒకవైపు పార్లమెంట్ ఎన్నికల ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తుండగా మరో ఎన్నికలతో సిద్ధమయ్యారు ఓటర్లు. వరంగల్, ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక హీటెక్కిస్తోంది. ఈ ఉపఎన్నికను ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ప్రచారం హోరెత్తుతోంది. సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలని బీఆర్ఎస్, ఈసారి ఎలాగైనా పాగ వేయాలని కాంగ్రెస్ పట్టుదలతో వ్యవహరిస్తుంది.ఈ ఎన్నికల్లోనూ అధిక ఓట్లు సాధించాలని భారతీయ జనతా పార్టీ భావిస్తుంది. ప్రచారానికి ఇంకా మూడు రోజులే గడువు ఉండడంతో అభ్యర్థుల తరఫున కీలకనేతలు రంగంలోకి దిగారు.

ప్రచార రంగంలోకి అగ్రనేతలు

వరంగల్, ఖమ్మం, నల్గొండ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 2021 లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయం సాధించారు. అయితే గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలిచారు. దీంతో ఆయన తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఇక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. మొత్తం 52 మంది అభ్యర్థులు బరిలో ఉండగా కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేష్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. ఇప్పటికే అసెంబ్లీ నియోజకవర్గస్థాయిల్లో పట్టభద్రుల సమావేశాలు నిర్వహించారు.మార్నింగ్‌వాక్‌లు, సోషల్ మీడియా, టీవీ ఛానల్‌తో పాటు వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రచారాన్ని ఉధృతం చేశారు.ప్రచారానికి మూడు రోజుల గడువు ఉండడంతో అభ్యర్థులతో పాటు వారి తరఫున కీలక నేతలు కాంగ్రెస్ తరఫున రాష్ట్ర మంత్రులు, బీజేపీ తరఫున కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి,ఈటల రాజేందర్, బీఆర్ఎస్ తరఫున కేటీఆర్, హరీష్‌రావు,జగదీశ్‌రెడ్డి జిల్లాలో జిల్లాలో ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నారు. మరోవైపున తెర వెనక తమ బలం ఉపయోగించి పట్టభద్రుల ఓట్లు సాధించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు.

పాగా వేసేందుకు కాంగ్రెస్

గత ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన తీన్మార్ మల్లన్న రెండో స్థానంలో నిలిచారు. దీంతో ఈ స్థానంలో ఎలాగైనా కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని లక్ష్యంతో తీన్మార్ మల్లన్నను పార్టీ అభ్యర్థిగా బరిలోకి దించింది. తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ఉమ్మడి జిల్లాల మంత్రులు ఉత్తంకుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కొండ సురేఖ, సీతక్కతో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కీలక నేతలు ప్రచారం సాగిస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గస్థాయి పట్టభద్రుల సదస్సులను నిర్వహించారు.మేధావివర్గం, విద్యావంతులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు మల్లన్నను గెలిపించాలని కోరుతున్నారు. ఈ ఎన్నికల్లో గెలిచి మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుచుకుని తన ఆధిపత్యాన్ని చాటాలని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. దీంతో తమ గెలుపు సులభమని పార్టీ ముఖ్య నేతలు చెబుతున్నారు.

సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు బీఆర్ఎస్

పట్టభద్రుల నియోజకవర్గం ఏర్పాటైనప్పటి నుంచి వరుసగా గెలుస్తూ వచ్చిన బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో సీటు ను నిలబెట్టేందుకు ప్రయత్నిస్తుంది. పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి గెలుపు కోసం వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రంగంలోకి దిగారు. ఇప్పటికే అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా కీలక నేతలను ఇన్‌చార్జిలుగా పార్టీ అధిష్టానం నియమించింది. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఈ స్థానం నుంచి రెండు పర్యాయాలు పోటీ చేయడంతో ఆయనకున్న విస్తృత సంబంధాలు అనుభవం ఇక్కడ అభ్యర్థికి దోహదపడతాయని భావిస్తున్నారు. ఈ సీట్లు దక్కించుకోవడం ద్వారా ప్రశ్నించే ప్రతిపక్షంగా తాము పని చేస్తామని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు.

పట్టభద్రుల్లోనూ బలమైన ఓటు బ్యాంకు కోసం బీజేపీ యత్నం

పట్టభద్రుల ఎమ్మెల్సీ సీటును గెలవాలనే లక్ష్యంతో బీజేపీ ప్రచార పర్వంలోకి దిగారు. కేంద్రమంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, బీజేపీ నేత ఈటల రాజేందర్ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి గెలుపునకు శ్రమిస్తున్నారు. రాష్ట్రంలో బీజేపీ బలపడిందని పార్లమెంట్ ఎన్నికల్లో తమదే పైచేయిగా చెబుతున్నా బీజేపీ పట్టభద్రుల ఆదరణ కూడా తమకే ఉందని నిరూపించే సంకల్పంతో ఉంది. గ్రాడ్యుయేట్స్‌ను తమ వైపుకు తిప్పుకునేందుకు కిషన్‌రెడ్డి వరంగల్ యాదాద్రి జిల్లాలో ప్రచారం చేశారు.ప్రత్యర్థుల కంటే మెరుగ్గా పోరాడి మొదటి ప్రాధాన్యత ఓట్లు సాధించాలని పట్టుదలతో బీజేపీ నాయకులు ప్రచారం సాగిస్తున్నారు. పట్టభద్రుల స్థానంలో తమ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతున్నారు. ఈ ఉపఎన్నిక మూడు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారడంతో పోరు ఆసక్తికరంగా మారింది. పోలింగ్ తేదీ సమీపిస్తుండడంతో అగ్రనేతలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు.అయితే పట్టభద్రులు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాల్సిందే.